## రేడియాలజీలో మొదటి ర్యాంక్ సాధించిన డాక్టర్ భవానీ శంకర్

ప్రొద్దుటూరు డిసెంబర్ 20 ప్రభాతవార్త



అఖిలభారత వైద్య విజ్ఞానసంస్థ న్యూ ఢిల్లీ వారు నిర్వహించిన జాతీయస్థాయి డాక్టర్ ఆఫ్ మెడిసిన్ ఎయిమ్స్ మెరిట్ టెస్ట్లో డాక్టర్ భవాని శంకర్ మొదటి ర్యాంకు సాధించి శ్రీచిత్రా తిరునాల్ ఇన్స్యూట్ ఫార్ మెడికల్ సైన్సెస్ మరియు టెక్నాలజి, తిరువనంతపురంలో (కార్డియోవ్యాస్కులార్ రేడియాలజి మరియు ఎండోవ్యాస్కులార్ ఇంటర్వెంషన్ విభాగములో) డాక్టరేట్ ఆఫ్ మెడిసిన్ లో సీటు సాధించాడు. డాక్టర్ భవాని శంకర్ తండ్రి డి.సుధాకర్, సి.ఐ.డి. డిపార్ట్మెంట్, తిరుపతిలో పని చేస్తుండగా, తల్లి సుధ మాధవి గృహిణిగా ఉన్నారు. 10వ తరగతి వరకు స్థానిక గౌతమ్ హైస్కూల్ ప్రొద్దుటూరులో, ఇంటర్ విజయవాడలో పూర్తి చేశాడు. కర్నూల్ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ చేసి ఎండో వ్యాస్కులార్ ఇంటర్ వెన్షన్ రేడియాలజిలో డిఎం చేసి ప్రజలకు సేవ చేస్తానని భవాని శంకర్ తెలిపారు. ఈ ఘణతను సాధించిన సందర్భంగా గౌతమ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ టి. సుధీర్, డైరెక్టర్ టి. మునిస్వామి నాయుడు మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.


ప్రభాత

# కడప-అన్నమయ్య



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



ఆదివారం 21 డిసెంబర్ 2025


## హస్తివారిపల్లిలో కాలుష్యంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

రాజంపేట,డిసెంబర్20 ప్రభాతవార్త

రాజంపేట మండలం పెద్ద కారంపల్లి గ్రామపంచాయతీ హస్తి వారిపల్లి గ్రామంలో శనివారం బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ పర్యటించారు.గ్రామస్తులు కంకర క్రషర్ యూనిట్ వల్ల తమకు చాలా ఇబ్బందిగా ఉన్నదని, ముఖ్యముగా కాలుష్యం ఎక్కువైందని, పంటలు నాశనం అవుతున్నాయని, అనారోగ్య సమస్యలు కూడా తలెత్తుతున్నాయని సాయి లోకేష్ కు వివరించారు. బ్లాస్టింగ్ తో ఇల్లు కూడా దెబ్బతింటున్నట్లు తెలిపారు. కాలుష్యంపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు గ్రామస్తులతో కలిసి సాయి లోకేషన్ జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను కలిసి కాసర్ వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందిని కాలుష్యాన్ని వివరించారు. జిల్లా కలెక్టర్ త్వరితగతిన ఈ సమస్యకు పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చినట్లు సాయి లోకేష్‌కి తెలియజేశారు.



బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ తో సమస్య చెబుతున్న గ్రామస్తులు

# పరిశుభ్రతను జీవితశైలిగా మార్చుకోవాలి

పీలేరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త:

పరిశుభ్రతను జీవితశైలిగా మార్చుకోవాలని, ప్లాస్టిక్ నిర్మూలనే లక్ష్యంగా పునర్వినియోగించదగిన వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహిద్దామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పిలుపునిచ్చారు. పిల్లో నియోజకవర్గంలోని కలకడలో శనివారం ఉదయం జరిగిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రత అనేది ఒక్కరోజు లేదా ఒక్క నెలలో జరిగే కార్యక్రమం కాదని, అది ప్రతి ఒక్కరి జీవితంలో భాగంగా మారాలని తెలిపారు. మన రాష్ట్రాన్ని, జిల్లాను, మండలాన్ని, గ్రామ పంచాయతీని, పాఠశాలలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా మాత్రమే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని పేర్కొన్నారు. పరిశుభ్రత లోపిస్తే అనేక ఆరోగ్య, పర్యావరణ సమస్యలు ఎదురవుతాయని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి, ప్రతి నెల వివిధ రకాల థీమ్స్ ప్రజల్లో అవగాహన పెంచుతోందని తెలిపారు. గ్రీన్ ఆంధ్ర కార్యక్రమం ద్వారా పచ్చదనం పెంపొందించడం, ప్రతి చోట చెట్లు నాటడం ద్వారా మెరుగైన వాతావరణాన్ని సృష్టించడం జరుగుతుందని వివరించారు. అలాగే, ప్లాస్టిక్ నిర్మూలన పై ప్రత్యేక దృష్టి సారించి, పునర్వినియోగించదగిన వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల థీమ్‌గా డిస్పోజబుల్ (ఒకసారి ఉపయోగించి పారవేయదగిన) వస్తువుల వినియోగం తగ్గించి, రీయూజబుల్ వస్తువుల వినియోగాన్ని పెంచడం అనే అంశాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ వస్తువుల వల్ల పర్యావరణానికి తీవ్రమైన నష్టం జరుగుతుందని, మళ్లీ మళ్లీ వాడగలిగే వస్తువులు ఉపయోగిస్తే ఆ నష్టం గణనీయంగా తగ్గుతుందని పేర్కొన్నారు. దీనికి ఉదాహరణగా రాష్ట్ర సచివాలయాల్లో ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ల వినియోగాన్ని నిషేధించి, గ్లాస్ వాటర్ బాటిళ్లను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. దీని వల్ల లక్షల సంఖ్యలో ప్లాస్టిక్ బాటిళ్ల వినియోగం తగ్గిందని అన్నారు. ఇదే విధంగా జిల్లాలు, మండలాలు, గ్రామ పంచాయతీల స్థాయిలో కూడా రీయూజబుల్ వస్తువుల వినియోగాన్ని పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా సర్క్యులర్ ఎకానమీ భావనను ప్రజల్లోకి తీసుకెళ్లడం లక్ష్యమని తెలిపారు. ఒకే వస్తువును మళ్లీ మళ్లీ వినియోగంలోకి తీసుకురావడం ద్వారా భారీగా ఆర్థిక వనరులు ఆదా చేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థి, ప్రతి పౌరుడు ఈ సందేశాన్ని తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువుల వరకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు . ప్రజలందరూ మన స్ఫూర్తిగా ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తే, రాబోయే తరాలకు ఒక స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్రను అందించగలమనే విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద విద్యార్థిని విద్యార్థులు, జిల్లా కలెక్టర్ కు ఘనంగా స్వాగతం పలికారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశిలించి వర్మి కంపోస్ట్ తాయారు చేసి విధానం మరియు వాటి వినియోగాన్ని కలకడ మండలంలో తయారు చేస్తున్న పట్టు చీరలు, చీపురు కట్టల తయారుచేసి వాటిని విక్రయించే ప్రదేశాలను, విలువ తెలుసుకొని వారికి ఇంకా మెరుగుపడేందుకు కావలసిన ప్రోత్సాహకాలు అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వం కళాశాల నుండి కలకడ ఆర్టీసీ బస్టాండ్ వరకు నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించి, బస్టాండ్ వరకు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద మానవహారం ఆకారంలో నిలబడి స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రాధమ్మ, జి ఎస్ డబ్ల్యూ ఎస్ శాఖ జిల్లా అధికారి లక్ష్మీపతి, మండల తాసిల్దార్ మహేశ్వరీ, ఎంఈఓ మునేంద్రనాయక్, డిప్యూటీ ఎంపీడీఓ , ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లుఉద్యోగులు, సర్పంచ్, ప్రజా ప్రతినిధులు విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



విక్రయశాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

## ప్రేమ, దయ, క్షమ గుణాలకు ప్రతి రూపం ఏసుక్రీస్తు







కడప, డిసెంబర్ 20 ప్రభాతవార్త

ప్రేమ,దయ,క్షమ గుణాలకు ప్రతి రూపం ఏసుక్రీస్తు అని జిల్లా ప్రజలందరికీ ముందస్తు గా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు అని ప్రభుత్వ విప్ మరియు కడప శాసన సభ్యురాలు రెడ్డప్పగారి మాధవి రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా సచివాలయంలోని పిజిఆర్ఎస్ సమా వేశపు మందిరం నందు క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మరియు కడప ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రేమ, దయ,క్షమ గుణాలకు ప్రతి రూపం అని,ప్రతి ఒక్కరి జీవితాల్లో క్రిస్మస్ పండుగ వెలుగులు నింపాలని తెలిపారు.జిల్లా ప్రజలందరికీ ముందస్తుగా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు అన్నారు. క్రిస్మస్ పండుగ తో పండుగ వాతావరణం మొదలు అయి సంక్రాంతి పండుగ తో ముగుస్తుందనన్నారు.ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరిని గౌరవిస్తూ వారి సాంప్రదాయాలను కూడా గౌరవిస్తూ ముందుకు పోవాల్సిన అవసరం ఎంతైనా ఉందనన్నారు. నేను చిన్నప్పటి నుంచి క్రిస్టియన్ స్కూల్స్ లోనే విద్యను అభ్యసించానని గుర్తు చేసుకొన్నారు.క్రిస్మస్ పండగను సంతోషంగా ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు. డిఆర్ఓ విశ్వేశ్వరనాయుడు మా ట్లాడుతూ ఏసుక్రీస్తు పుట్టినరోజును పండుగగా నిర్వహించడంసంతోషదాయకమన్నారు. క్రిస్మస్ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని తెలిపారు. మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి హిదయతుల్లా మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను అందరూ సంతోషంతో జరుపుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేకును కోసి క్రైస్తవ పెద్దలు, పాస్టర్లకు పంచిపెట్టారు. అనంతరం కొవ్వొత్తులతో క్యాండిల్ లైట్ నిర్వహించారు. సెమీ క్రిస్మస్ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాలలో ముందస్తుగా నిర్వహించడం సంతోషకరమని పాస్టర్లు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిషప్ లు కె. సామ్యూల్,డేనియల్ కృష్ణ దాస్, పాస్టర్లు జాన్,మోహన్, ఓ.ప్రభుదాస్,రాజేష్ రంజిత్, ప్రసన్న దాస్, సంబంధిత శాఖల అధికారులు పెద్ద ఎత్తున క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటంతోనే పాలకులు మేల్కొనేది

### జిల్లా కేంద్ర సాధన శిబిరంలో నేతలు



నిరాహార దీక్షలో బ్రాహ్మణపల్లి, వరదయ్యగారి పల్లె నేతలు

రాజంపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త

ప్రజా పోరాటంతోనే ఏ సమస్య అయినా పరిష్కారానికి అవకాశం ఉంటుందని,ప్రజల భాగస్వామ్యం లేకపోతే పాలకులు మేల్కొనరని పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న నిరాహార దీక్షలలో శనివారం పదవరోజు మండలంలోని వరదయ్యగారి పల్లె, బ్రాహ్మణపల్లె గ్రామపంచాయతీ ప్రజా ప్రతినిధులు, నేతలు కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రాజంపేట జిల్లా కేంద్రం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఎంతోకాలంగా ఈ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నా పట్టించుకోకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ప్రజలు ఆందోళనలో పాలుపంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేశారు. నిరాహార దీక్షలోబ్రాహ్మణ పల్లె పంచాయతీకి చెందిన కొమ్మి సాంబశివయ్య, కొమ్మి మహేష్, ముత్తినేని శాంతయ్య, కొల్లా వెంకటసుబ్బయ్య, పైడి సుధాకర్, వేలూరు ప్రసాద్, సగినాల ఖాదర్ భాష, కె వెంకట సుబ్బయ్య, కొల్ల చంద్ర, పథకమురి చంద్రమోళి, సగినాల రమేష్ బాబు, దేవినేని రమణ, వరదాయగారి పల్లె పంచాయతీకి చెందిన కామినేని సతీష్, కె సినాయుడు, నాగార్జున, రామయ్య, సోమయ్య, రాము, శ్రీనివాసులు, చంద్ర, నారాయణ, సురేష్, సాంబయ్యా, సోమయ్య, గోపి, గురయ్య, జేఏసీ నేతలు పాల్గొన్నారు.

## రాజంపేట జిల్లా కేంద్రం కోసం విద్యార్థుల భారీ ర్యాలీ

చిట్వేలి, డిసెంబర్ 20, ప్రభాతవార్త:



రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ శనివారం ఉదయం శ్రీ సాయి వికాస్, శ్రీ పద్మావతి, అక్షర ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులు తమ యాజమాన్యం ఆధ్వర్యంలో ఆర్టీసీ ప్రాంగణం నుంచి వైయస్సార్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లాకు కావలసిన అన్ని యోగ్యతలు రాజంపేటకు ఉన్నాయని, ఎన్నికల సభలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని, మాకు న్యాయం జరగాలని మండల జేఏసీ సభ్యులు, ప్రజలు, విద్యార్థులు హోరెత్తిన నినాదాలు చేశారు.శాసనసభ్యులు అరవ శ్రీధర్,కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఈ ర్యాలీ లో పాల్గొని తమ మద్దతు తెలిపారు. వారు మాట్లాడుతూ రైల్వే కోడూరు రాజంపేట అభివృద్ధి జిల్లా ఏర్పాటుతోనే జరుగుతుందన్నారు. ప్రజలకు త్వరితగతిన సేవలు లభిస్తాయని, దూరం తగ్గుతుందని, యువతకు విద్యా, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. జిల్లా ప్రకటన చేసేంతవరకు అందరూ కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం తిరుమల రెడ్డయ్య, మాదినేని నరేష్ బాబు, రాయి మల్లికార్జున, గాడి ఇంతియాజ్, ఉపసర్పంచ్ ఉమా మహేశ్వర్ రెడ్డి ఆకేపాటి వెంకటరెడ్డి,రైల్వే కోడూరు ఎడ్యుకేషన్ జేఏసీ నాయకులు సాయి డిగ్రీ కాలేజి కరస్పాండెంట్ ముత్యాల పెంచలయ్య ,ఎస్వీ కాలేజి కరస్పాండెంట్ శ్రీనివాసులు సిల్వర్ బెల్స్ కుమార్,విక్టరీ స్కూల్ నరసింహ రెడ్డి,మక్కా స్కూల్ రాజశేఖర్,కూటమి నాయకులు మరియు పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎస్సై వినోద్ కుమార్ తమ సిబ్బందితో పర్యవేక్షించారు.

## వాకర్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ శరత్‌కు సన్మానం

రాజంపేట,డిసెంబర్20 ప్రభాతవార్త





శరత్‌కుమార్‌రాజును సన్మానిస్తున్న దృశ్యం

వాకర్స్ ఇంటర్నేషనల్ క్లబ్ విస్తృతంగా సేవలు అందించిన వైస్ ప్రెసిడెంట్ కొండూరు శరత్ కుమార్ రాజులు వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ప్రభావతి ఘనంగా సన్మానించారు. శనివారం వాకర్స్ ఇంటర్నేషనల్ 2025 కన్వెన్షన్ జరిగింది. ఈ సందర్భంగా శరత్ కుమార్ రాజు ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి విస్తృతంగా సేవలు అందించినందుకు ఉత్తమ వైస్ ప్రెసిడెంట్ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒక ఇంటర్నేషనల్ ప్రతినిధులు రవిరాజు, సత్యానాదం, గుణేశ్వర్, సీతారామయ్య, చేజర్ల సుబ్రహ్మణ్యం రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

పీలేరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త:



పంచాయతీ సిబ్బంది, కార్మికులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కార్యదర్శి

పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యకర జీవన విధానం, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానంద రెడ్డి, ఏఎంసి చైర్మన్ పురం రామమూర్తి తెలిపారు. ప్రతి నెలా మూడో శనివారం జరిగే "స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని పంచాయతీ కార్యాలయం ఆవరణంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ పురం రామమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి, వాటిని సంరక్షించాలని, పట్టణ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని పంచాయతీ కార్మికులకు సూచించారు. ప్రతి ఒక్కరూ తమ సామర్థం మేరకు శ్రమదాన కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని శుభ్రతతో పాటు సమాజసేవే లక్ష్యంగా ఈ కార్యక్రమం ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు యల్లెల రెడ్డప్ప రెడ్డి, ప్రముఖ నేత పోలిశెట్టి సురేంద్ర (సాపల సూరి), దేవి రెడ్డి రమణారెడ్డి, రైతు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రహమతుల్లా, రెడ్డి ముని, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యాలయ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## 20 లక్షలకు పైగా చేప పిల్లల విడుదల

బద్వేలు, డిసెంబర్ 20, ప్రభాతవార్త



బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం బ్రాహ్మణపల్లి పంచాయతీలో మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపరిచే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుమారు 20 లక్షలకు పైగా చేప పిల్లలను డ్యామ్‌లో విడుదల చేసింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి మాట్లాడుతూ కష్ట కాలంలోనూ గోపవరం మండల ప్రజలు తెలుగుదేశం పార్టీపై నమ్మకంతో ఉన్నారని తెలిపారు. ప్రజల సమస్యలు తమ దృష్టికి వస్తే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఈ ప్రాంతంలో ఆక్వా పరిశ్రమ ఏర్పాటు కోసం సంబంధిత అధికారులతో చర్చించి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో, మత్స్య శాఖ మంత్రి ఆదేశాల మేరకు చేపట్టారు. చేప పిల్లలను నీటిలో విడిచే కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ ఏపీఐఐ సీ డైరెక్టర్ మద్దిబోయిన ప్రసాద్ రెడ్డి, ఎల్ఎస్పీ డ్యామ్ చైర్మన్ రమణారెడ్డి, గోపవరం జడ్పీటీసీ కలువాయి జయరాం రెడ్డి, తహసిల్దార్ త్రిభువన్ రెడ్డి, అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి కూటమి కట్టుబడి ఉంది

ప్రొద్దుటూరు అర్బన్ డిసెంబర్ 20 ప్రభాతవార్త



స్థానిక నెహ్రూ రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు 20వ విడత కింద 86 మంది లబ్ధిదారులకు 59,89,395 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం "ఆరోగ్య ఆంధ్రప్రదేశ్" దిశగా దృఢంగా ముందుకు సాగుతోందని పేదల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అండగా నిలుస్తూ,అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందేలా చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ శ్రీనివాసాచారి,రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్,టీడీపీ ప్రొద్దుటూరు మండల అధ్యక్షుడు సీతంపల్లె చంద్ర,మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు,టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు చింతకుంట కుతుబుద్దీన్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొండయ్య,టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి,ఘంటసాల వెంకటేశ్వర్లు,కౌన్సిలర్లు వంగనూరు మురళీధర్ రెడ్డి,కంకర గౌస్,నూరి,పోసా భాస్కర్, మాజీ కౌన్సిలర్లు సూర్యనారాయణ రెడ్డి,తలారి పుల్లయ్య,బేపారి ఆరీఫ్,సానా వెంకట సుబ్బారెడ్డి, బాబు, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

### నారాలోకేష్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

బద్వేలు, డిసెంబర్ 20 (ప్రభాతవార్త):



నియోజకవర్గం అభివృద్ధికై చేయూతనందించాలని బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం ఆమె మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో లోకేష్‌ను కలిశారు. అనంతరం నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు అందుకు తాము చేపడుతున్న చర్యలను ఆయనకు వివరించడంతోపాటు దీర్ఘకాలికంగా ప్రజలు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను ఆయన దృష్టికెళ్లడం జరిగిందన్నారు. కూటమి అంటేనే అభివృద్ధి అని తెలియజేస్తూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామి ఇచ్చినట్లు తెలిపారు.

# పరిశుభ్రతే ప్రగతికి సోపానం

కడప క్రైం, డిసెంబరు 20, ప్రభాతవార్త:





మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా జీవించవచ్చని ఏఆర్ అదనపు ఎస్పీ బి.రమణయ్య పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని శనివారం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఆర్ అదనపు ఎస్పీ మాట్లాడుతూ స్వచ్ఛత అనేది ప్రతి పౌరుడి విధి అని స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా మనం మన పరిసరాలను పరిశుభ్రంగాఉంచుకోవడమే కాకుండా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో తోడ్పడాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన వాతావరణంలో మనసు ప్రశాంతంగా ఉండి ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తించవచ్చని తెలిపారు. నేడు మనం తీసుకునే చర్యలు భావి తరాల ఆరోగ్యాన్ని ప్రభావితంచేస్తాయని గుర్తించి పరిశుభ్రతపై మనం చూపే శ్రద్ధ వారికి మంచి జీవన వాతావరణాన్ని అందించడంలో కీలకమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు శివరాముడు, శ్రీశైలరెడ్డి, ఆర్ఎస్సైలు, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణే ప్రధాన లక్ష్యం

కడప క్రైం, డిసెంబరు 20, ప్రభాతవార్త:

కర్నూలు రేంజ్ డీఐజీ డా.కోయ ప్రవీణ్ ఆదేశాలు, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఉత్తర్వుల మేరకు వైఎస్ఆర్ కడప జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని వివిధ పోలీసు స్టేషన్‌ల పరిధిలో ఈ కార్యక్రమాలు చేపట్టి వాహనదారులు, ప్రజలకు రోడ్డు భద్రతా నిబంధనలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వాహనదారులకు పలు సూచనలు చేశారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, అలా చేస్తే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఇది ప్రాణాలను కాపాడుతుందన్నారు. వేగంగా, అతిగా లోడ్ చేసి వాహనాలు నడపడం ప్రమాదకరమని దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని, డ్రంకన్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రోడ్డు భద్రతపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణాలు చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## మండలంలో స్వచ్ఛ ఆంధ్రస్వర్ణ ఆంధ్ర

దువ్వూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త:



మండలం లోని వివిధ చోట్ల శనివారం స్వచ్ఛ ఆంధ్రస్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ సంజీవరెడ్డి కార్యాలయం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను, కంప చెట్లను సిబ్బందితో కలిసి తొలగించారు. అలాగే ఎంపీడీవో సుబ్బారెడ్డి చల్లాబసాయ పల్లె జిల్లా పరిషత్ హైస్కూల్ లో జరిగిన స్వచ్ఛ ఆంధ్రస్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్.ఐ ధనుంజయుడు సిబ్బంది కలిసి మొక్కలను తొలగించారు. కార్యక్రమాలలో డిప్యూటీ ఎంపీడీవో హరికృష్ణ, ఆర్ఐ జాన్సన్, డిప్యూటీ తాసిల్దార్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 20, ప్రభాతవార్త:



జిల్లాలో ఇటీవల చోటు చేసుకుంటున్న దొంగతనాలు, ఇళ్ల దొంగతనాలు, చెయిన్ స్నాచింగ్ వంటి ఆస్తి నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రొద్దుటూరు రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని కేవీఆర్ కాలనీలో పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు రూరల్ సీఐ ఎం.నాగభూషణ్‌తో పాటు ప్రొద్దుటూరు రూరల్ ఎస్సై కేసీ రాజు పాల్గొన్నారు. వారు కాలనీ ప్రజలకు ఇళ్లలో జరిగే దొంగతనాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ దొంగతనాల నివారణలో ప్రజల అప్రమత్తతే మొదటి ఆయుధం అని స్పష్టం చేశారు. ఇళ్లను ఖాళీగా ఉంచి బయటకు వెళ్లే సమయంలో నగదు, బంగారు, ఇతర విలువైన వస్తువులు ఇళ్లలో ఉంచకూడదని, తలుపులు, తాళాలు పక్కాగా వేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు చెయిన్ స్నాచింగ్ ఘటనల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని హితవు పలికారు. అలాగే ప్రొద్దుటూరు రూరల్ పీఎస్‌లో అమలులో ఉన్న ఎల్‌హెచ్‌ఎంఎస్ సదుపాయాన్ని ప్రజలు తప్పనిసరిగా వినియోగించుకోవాలని సీఐ కోరారు. ఇళ్లను తాళం వేసి వెళ్లే వారు ఎల్‌హెచ్‌ఎంఎస్‌తలో తమ ఇళ్లను నమోదు చేస్తే పోలీసుల ద్వారా నిరంతరం గస్తీ మరియు పర్యవేక్షణ చేపడతామన్నారు. పోలీసులు–ప్రజలు సమన్వయంతో పనిచేస్తేనే దొంగతనాలు మరియు ఇతర నేరాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయవచ్చని శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం అత్యవసరమని సీఐ నాగభూషణ్ స్పష్టం చేశారు.

## స్వామివారికి అభిషేకం పూల అలంకరణ..

సుండుపల్లె, డిసెంబర్ 20,ప్రభాతవార్త :

మండల పరిధిలో ని ఆరోగ్యపురములో వెలిసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయము ఈరోజు స్వామివారికి అభిషేకంతో పాటు పూలాలంకరణ చేయడం జరిగిందని, అలాగే స్వామివారికి మంత్ర ఉచ్చరణ అనంతరం నైవేద్యం సమర్పించి కర్పూర హారతి ఇవ్వడం జరిగినదని, అలాగే దేవాలయంలో గరుడ స్వామి వారికి, తులసి మాతకి ఆంజనేయ స్వామి వారికి ,పూల అలంకరణ అనంతరం నైవేద్యం సమర్పించి హారతి ఇవ్వడం జరిగినదని,వచ్చిన భక్తులు లకుస్వామి వారికి దర్శనం అనంతరం వారి పేర అర్చన చేసి తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగినదని అలాగే వచ్చిన భక్తులు తల లీలలు సమర్పించుకున్నారని అర్చక స్వామి అమృనాయక్ తెలియజేసారు.

## ఆర్థిక బలోపేతమే లక్ష్యంగా శిక్షణ కార్యక్రమం

నందలూరు , డిసెంబర్ 20 ప్రభాతవార్త :

మండల సభా భవనంలో గ్రామపంచాయతీల సొంత ఆదాయ వనరులను పెంచుకునే అంశంపై మండలంలోని అన్ని గ్రామ సచివాలయ సిబ్బందికి ఒక్క రోజు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో మండలంలోని అన్ని పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ కె.ఆర్.ఎం. ప్రసాద్ డిప్యూటీ ఎం.పి.డి.ఓ జి. మాల్యాద్రి డిప్యూటీ ఎం.పి.డి.ఓ ఎం. పద్మజ, అలాగే మండల పరిషత్ కార్యాలయ పరిపాలన అధికారి పాల్గొని శిక్షణ తరగతులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీల ఆదాయ వనరుల పెంపు, పన్నుల సమర్థ వసూలు, ఆర్థిక స్వావలంబన సాధనపై సిబ్బందికి అవగాహన కల్పించారు.

## సిద్ధవటం ప్రజల ఆకాంక్ష కొరకు పనిచేస్తాం

సిద్ధవటం డిసెంబర్ 20 ప్రభాతవార్త



సిద్ధవటం మండల ప్రజల ఆకాంక్ష మేరకు పనిచేస్తామంటూ మండల జేఏసీ నాయకులు తెలిపారు మండల కేంద్రమైన సిద్దోటంలో శనివారం జేఏసీ నాయకులు మాట్లాడుతూ 22 న సిద్ధవటం మండలం రాయచోటిలో విలీనం గెజిట్ నోటిఫికేషన్ రద్దు పరుచుటకై చలో కలెక్టరేట్ కరపత్రాలు పంపిణీ చేశామని సిద్ధవటం మండల ప్రజలఆకాంక్ష మేరకు జేఏసీ రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నామన్నారు. కడప జిల్లాలో అంతర్భాగమైన సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలను తిరిగి కడప జిల్లాలో విలీనం చేసేందుకు చలో కలెక్టరేట్ కరపత్రాల పంపిణీ చేశామని జేఏసీ నేతలు, బండారు రాజగోపాలయ్య, పాలెం నారాయణ, పోలు వెంకటసుబ్బయ్య, బాలుగారి వెంకటసుబ్బయ్య, అయ్యవారు నాయుడు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండే చుక్కలు

పీలేరు డిసెంబర్ 20 ప్రభాతవార్త:



అప్పుడే పుట్టిన బిడ్డనుండి ఐదేళ్ల లోపు పిల్లలందరికీ బాధ్యతగా పోలియో చుక్కల మందు వేయించాలని ఆదర్శ వికలాంగుల సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు పి. వెంకటాచలపతి, కె. వెంకటరమణ తెలిపారు. శనివారం పీలేరులో వారు మాట్లాడుతూ ఈనెల 21న ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి బిడ్డకూ చుక్కల మందు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.

## నేడు మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలు

పోరుమామిళ్ల రూరల్, డిసెంబర్ 20 ప్రభాత వార్త:



నేడు జరగబోవు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని బద్వేల్ నియోజకవర్గం వైసిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ, రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. కావున నియోజవర్గంలోని వైయస్సార్సీపి కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

## జగన్ పాలనలో చారిత్రాత్మక నిర్ణయాలు..

కడప కార్పొరేషన్ డిసెంబర్ 20 ప్రభాతవార్త:



గత జగన్ పాలనలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, నామినేటెడ్ పదవులు, పనుల లో బడుగు బలహీన వర్గాల వారికి 50 అవకాశం కల్పించడం, సచివాలయాలు ఏర్పాటు, యువతకు ప్రభుత్వ ఉద్యోగాల వంటి చారిత్రాత్మకమైన నిర్ణయాలు అమలు చేశారని ఎన్ఆర్ గ్లోబల్ కన్వీనర్ ఆలూరి సాంబశివా రెడ్డి, గల్ఫ్, కువైట్ కన్వీనర్లు ఇలియాస్ బి.హెచ్, ముమ్మడి బాలిరెడ్డి లు కొనియాడారు. శుక్రవారం కువైట్ షర్క్ బెనైదాల్ గార్, బ్లూమ్ హోటల్ బేస్మెంట్ లో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినని పురస్కరించుకొని అభిమానులు, కువైట్ కమిటీ సభ్యుల సామాజిక కార్యక్రమాలు చేశారు. కార్యక్రమంలో గల్ఫ్ కో కన్వీనర్ గోవిందు నాగరాజు, కువైట్ కో కన్వీనర్లు రమణ యాదవ్, మర్రి కళ్యాణ్, షా హుసేన్, గల్ఫ్ కోర్ కమిటీ సభ్యులు పులపత్తూరు సురేష్ రెడ్డి, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్. లక్ష్మీ ప్రసాద్ యాదవ్, షేక్ రహమతుల్లా, షేక్ అప్సర్ అలీ, కార్యవర్గ సభ్యులు షేక్ యాసిన్ గల్ఫ్ అడ్వైజర్ నాయిని మహేశ్వర్ రెడ్డి, కో కన్వీనర్ మన్నూరు చంద్రశేఖర్ రెడ్డి, గల్ఫ్ కోర్ కమిటీ సభ్యులు నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కువైట్ గవర్నింగ్ కౌన్సిల్ నెంబర్లు షేక్ గఫార్, యు. రమణారెడ్డి, గజ్జల నరసారెడ్డి, ఆరవ సుబ్బారెడ్డి, షేక్ సబ్దార్, మహబూబ్ బాషా ( ప్రొద్దుటూరు) పిడుగు సుబ్బారెడ్డి, మహబూబ్ బాషా ( జులైబి ) పల్లె సుబ్బరామి రెడ్డి, భాస్కర్ రెడ్డి, అబూ తురాబ్, పాలతోటి మణి , చంద్రపాడు చిన్నోడు, లక్కీ అజీస్, సూర్య, నరసింహ యాదవ్, రాంబాబు, పి. సుదర్శన్ రెడ్డి, హరి ప్రసాద్, వెంకట సుబ్బరాజు, ఫిలిప్. యం. హనుమంతు రెడ్డి, రాకీ, షంషుద్దీన్, టి. కుమార్, షేక్. మహమ్మద్ పాల్గొన్నారు.

## మహిళల భద్రతపై అవగాహన

వేంపల్లె: డిసెంబర్ 20 (ప్రభాత వార్త)



పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలం లోని తాళ్లపల్లె గ్రామంలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు సీఐ నరసింహులు తెలిపారు. నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళల భద్రత, అత్యవసర పరిస్థితుల్లో 112 దయల్ చేయడం, పోక్సో చట్టం, బాల్య వివాహాల నివారణ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు తదితర అంశాలపై గ్రామస్తులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. పోక్సో చట్టం కింద నేరాలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని, బాల్య వివాహాలు సమాజ భవిష్యత్తును దెబ్బతీస్తాయని సూచించారు. అలాగే యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల శారీరక, మానసిక నష్టం కలుగుతుందని వివరించారు. గ్రామస్తులు పోలీసు శాఖతో సహకరించి, చట్టాల అమలులో భాగస్వాములుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, యువకులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## రోడ్డుభద్రతపై అవగాహన సదస్సు

పెండ్లిమర్రి, డిసెంబరు 20, ప్రభాతవార్త:



మండలంలోని నందిమండలం గ్రామంలో శనివారం పెండ్లిమర్రి సీఐ చల్లని దొర రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని సూచించారు. నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్టు ధరించాలని, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నేతకు పరామర్శ

వేంపల్లి: డిసెంబర్ 20 (ప్రభాత వార్త)

వేంపల్లి టీడీపీ సీనియర్ నేత సింగారెడ్డి జయరామి రెడ్డి ని పరామర్శించిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి. జయరామిరెడ్డి ఆరోగ్యం బాగాలేక వేంపల్లిలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా శనివారం దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి(దిల్ మాంగే), మైనార్టీ సీనియర్ నాయకులు షబ్బీర్, గంగరాజు లతో కలిసి అయన ఇంటికి వెళ్లి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు.జయరామిరెడ్డి త్వరగా కోలుకొని ప్రజా క్షేత్రంలోకి తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ వైద్యనాథ్‌ను సన్మానించిన తులసి రెడ్డి

వేంపల్లె: డిసెంబర్ 20 (ప్రభాత వార్త)

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యునిగా పని చేయుచున్న డాక్టర్ వేమవరం వైద్యనాథ్ ఇటీవల ప్రజా సంకల్ప వేదిక అవినీతి నిరోధక కమిటీ కడప జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించబడ్డారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, సుబ్బారెడ్డి, ఐచర్ రమణ, నాగరాజు లు వైద్యనాథ్ ను శాలువ కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు.

## రాత్రివేళ అక్రమ నిర్మాణాలు

పీలేరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త:



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పట్టణం పరిధిలోని పద్మావతి నగర్ మొదలులో ఉన్న పీలేరు గ్రామ పంచాయతీకి చెందిన ప్రభుత్వ భూమిలో రాత్రివేళ అక్రమంగా నిర్మాణ పనులు చేపట్టడం ప్రజాస్వామ్యంపై, చట్టాలపై జరిగిన బహిరంగ దాడి అని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల. అమృత్ తేజ తీవ్రంగా మండిపడ్డారు. ఈ ఘటనపై ఎ.బి.ఎమ్.ఎస్.జె.ఏ.సి రాయలసీమ అధ్యక్షులు గుర్రం నారాయణ, ఎన్.ఎస్.యూ.ఐ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి సంపత్‌తో కలిసి పీలేరు గ్రామ పంచాయతీ ఈవో బ్రహ్మానంద రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ భూమిని రాత్రివేళల్లో కబ్జా చేయడం దారుణమన్నారు. అక్రమ నిర్మాణాలను తొలగించాలని కోరారు.

## ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక



బద్వేల్ అర్బన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త

బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం పీపీకుంట గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఏపీ మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి బొంత విజయ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు నెలల చిన్నారి నుంచి వృద్ధ మహిళల వరకు రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై హత్యలు, అత్యాచారాలు, అఘాయిత్యాలు జరుగుతున్నా, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. అనంతరం 15 మంది సభ్యులతో నూతన మండల కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షురాలిగా జి. సుప్రజ, కార్యదర్శిగా పి. ఓబులమ్మ, సహాయ కార్యదర్శిగా ఎన్. ఈశ్వరమ్మను ఎన్నిక చేశారు. ఉపాధ్యక్షులుగా పి. మున్నిని నియమించారు. కమిటీ సభ్యులుగా జ్యోతి, నాగమణి, నారాయణమ్మ, శ్యామల, ఆనందమ్మ, సుబ్బమ్మ, సంటెమ్మ, రత్తమ్మ, రమణమ్మ, రాములమ్మ, బీబీ పాల్గొన్నారు.

## ఆదాయ వనరులపై అవగాహన

దువ్వూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త:



మండల పరిధిలోని గ్రామ పంచాయతీలు తమ సొంత ఆదాయ వనరులపై అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో సుబ్బారెడ్డి అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు గ్రామ పంచాయతీ ఆదాయ వనరులపై సచివాలయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ప్రజలకు సంబంధించిన ఆస్తులు అన్నింటిని డిజిటల్ చేయాలని అప్పుడే గ్రామ పంచాయతీకి ఆదాయం వస్తుందన్నారు. వీటినన్నింటిపై దృష్టి పెట్టి సొంతంగా వనరులు కూర్చుకొని గ్రామపంచాయతీలు అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి హరికృష్ణ, ఏఈ శివకుమార్, సచివాలయాల డిప్యూటీ ఎంపీడీవో రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలో ఆదాయ వనరులు పెంచాలి

రాజుపాళెం, డిసెంబర్ 20, ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీలో ఆదాయవనరులు పెంచాలని, స్వామిత్వ సర్వే సక్రమంగా చేయాలని, బి.ఎల్.ఓ.లు నిజాయితీగా పనిచేయాలని ఎంపీడీఓ రామనాథరెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం ఎంపీడీఓ అధ్యక్షతన జరిగినది. స్వామిత్వ, పంచాయతీ ఆదాయం, ఎన్నికల బి.ఎల్.ఓ పనితీరుపై ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం గ్రామ సచివాలయం అధికారులకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఓపిఆర్డిలు షాకీర్ అలీ ఖాన్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రొద్దుటూరు డిసెంబర్ 20 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలో గత నాలుగేళ్లుగా టిడిపి పట్టణ అధ్యక్షులు బిసి నేత చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం మరియు పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసింది అందులో భాగంగా శనివారం కొర్రపాడు రోడ్డులోని పాత బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ యాదవ్ ప్రారంభించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ఆయన ప్రజల హృదయాలలో నిలిచిపోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో చెల్లా రవిశంకర్ యాదవ్ మూరబోయిన శ్రీనివాస యాదవ్ జయచంద్ర నల్లం రవిశంకర్ యేసునాథరెడ్డి ప్రసాద్ బంగి శివ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా డా.శివ నాయక్

కడప కార్పొరేషన్ డిసెంబర్ 20 ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా కడప జిల్లాకి చెందిన ప్రముఖ ఫిజియోథెరపీ వైద్యుడు, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర కో ఆర్డినేటరు, కడప డివిజన్ ఎస్సి ఎస్టీ విజిలెన్స్ మెంబెర్ డా.ఐ. శివా నాయక్ ని నియమించారు. ఈ సందర్భంగా డా.శివా నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో వున్న అన్ని గిరిజన గ్రామాలకు వెళ్లి గిరిజనుల సమస్యల గురించి తెలుసుకొని పరిష్కరిస్తానన్నారు. నాకు పదవి రావడానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీన్ మాధవ్, సంఘటన కార్యదర్శి మధుకర్, మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డికి, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పాంగి రాజారావు, రాష్ట్ర అధికార ప్రతినిధి వంగళ శశిభూషణ రెడ్డికి,బీజేపీ అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రేమ,శాంతి, సంతోషాలకు చిహ్నం క్రిస్మస్

లక్కిరెడ్డిపల్లి డిసెంబర్ 20 ప్రభాతవార్త

మండలంలోని మద్దిరేవుల గ్రామం సింగంరాజుగారి పల్లిలోని చర్చిలో ప్రముఖ పారిశ్రామిక వేత్త రాజ్ కుమార్ రాజు, ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, గ్రామస్తులతో కలిసి కేక్ కట్ చేసి ముందస్తు క్రిస్మస్ సంబరాలల్లో మాజీ ఎంఎల్ఏ గడికోట మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ పారిశ్రామికవేత్త రాజకుమార్ రాజు కుటుంభ సభ్యులు స్థానికంగా వృద్ధాశ్రమం ఏర్పాటు చేసి ఎన్నో ఏళ్లుగా సేవలు అందిస్తూ, ప్రతి ఏటా క్రిస్మస్ వేడుకలను ఘనంగా ఏర్పాటు చేయడం, అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తుండడం ఆదర్శనీయమన్నారు ఈ కార్యక్రమములో కొ ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, ఉప సర్పంచ్ లు సంజీవ రెడ్డి, రాజా రెడ్డి, మైనార్టీ నాయకులు చాన్‌భాష, బాబ్జాన్, జాకీర్,విశ్వనాథరెడ్డి, హ రినద రెడ్డి,ఏసురాజు, సుదర్శన్ రాజు,శ్రీనివాసులు,విజయ్,కిరణ్ పాల్గొన్నారు.

## దరఖాస్తు ఆహ్వానం

ఎడ్యుకేషన్ డిసెంబర్ 20 ప్రభాతవార్త :

వై.యస్.ఆర్. కడప జిల్లాలో వచ్చే 2026-27 విద్యా సంవత్సరానికి కొత్తగా ప్రైవేట్ పాఠశాలలు ప్రారంభించదలచిన యాజమాన్యాలు ఈ నెల 31వ తేదీలోగా ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి డా. వై. షంషుద్దీన్ వెల్లడించారు. cse.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా మాత్రమే దరఖాస్తులు స్వీకరించబడతాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిశీలన అనంతరం అనుమతులు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలలకు అనుమతి లభించిన తరువాత మౌలిక సదుపాయాల ఏర్పాటుకు సమయం అవసరం కానున్నందున, అన్ని పత్రాలను గడువు లోపల సమర్పించాలని సూచించారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

## స్వచ్ఛ్ ఆంధ్రపై మానవహారం,భారీ ర్యాలీ

నిమ్మనపల్లె డిసెంబర్ 20 ప్రభాతవార్త



స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర ఓ బృహత్తర కార్యక్రమమని మండల అధికారులు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన నిమ్మనపల్లెలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం లో విద్యార్థులచే మానవహారం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిడీఓ ఫక్రుద్దీన్ సాహెబ్, ఎంఈఓ పద్మావతి,డిప్యూటీ ఎంపీడీఓ లక్ష్మీపతి,ఏఓ రమేష్ బాబు,ఉర్దూ ఉపాధ్యాయుడు నాదిర్షావలి, ఉపాధ్యాయులు నీలవేణి, గోపాల్, నాదిర్షా గుల్జార్, శీనా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. అనంతరం అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు మానవహారం ని ర్వహించారు. కార్యక్రమంలో ఆశాకార్యకర్తలు, ఎంఆర్సీ సిబ్బంది మరియు ఎంపీడీవో కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లెం కొండ సురేష్ ఆకస్మిక మృతి

రైల్వే కోడూర్ డిసెంబర్ 20( ప్రభాతవార్త).

పట్టణంలోని ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు మల్లెం కొండ సురేష్ బాబు అకస్మికంగా మృతి చెందారు. ఈయన రైల్వే కోడూరు పట్టణంలోని ప్రముఖ ఆర్యవైశ్య సంఘంలో ప్రముఖ పాత్ర పోషించి సంఘంలో గుర్తింపు బడ్డారు. ఈయన ప్రధాన రహదారులు మల్లంకొండ లాడ్జి మరియు అయ్యప్ప గుడి పక్కన నయారా పెట్రోల్ బంకులు కలిగి పట్టణంలో సుపరిచితులు. ఈయన మృతికి పలువురు నాయకులు పాల్గొని సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## ఘనంగా బాస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ములకలచెరువు, డిసెంబర్ 20, ప్రభాతవార్త

మండల కేంద్రమైన మొలకలచెరువులో భారతీయ అంబేద్కర్ సేన (బాస్) ఆవిర్భవ దినోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక నాయునిచెరువుపల్లి రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాస్ నాయకులు మాట్లాడుతూ భారతీయ అంబేద్కర్ సేన బడుగు బలహీన ప్రజలకు అండగా ఉండి ఎన్నో సమస్యలు పరిష్కరించిందన్నారు. మదనపల్లి జిల్లా కోసం భారతీయ అంబేద్కర్ సేన అలుపెరగని పోరాటం చేసిందన్నారు. రానున్న రోజుల్లో ప్రజల సమస్యలు పరిష్కరానికి భారతీయ అంబేద్కర్ సేన ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమం లో బాస్ మండల అధ్యక్షుడు నరసింహ, మంత్రాల రమణ, సిపిఐ అంజప్ప, రెడ్డప్ప, రామప్ప, దేగాని హరి, దేగాని నరసింహులు, మధు, సిపిఎం నాయకులు

## జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలి

ములకలచెరువు, డిసెంబర్20, ప్రభాత వార్త:

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు విజయవంతం చేయాలని మండల పార్టీ కన్వీనర్ కోటిరెడ్డి మాధవరెడ్డి అన్నారు. స్థానిక మూడు రోడ్ల కూడలిలో ఆదివారం జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని మండల జడ్పిటిసి, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## విద్యార్థినిలకు ఆట వస్తువులు ఉచితంగా పంపిణీ

ప్రొద్దుటూరు డిసెంబర్ 20 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు చెందిన ఆదరణ వచన్న సేవా సంస్థ ఆధ్వర్యంలో కడప పట్టణంలోని నెహ్రూ యువ కేంద్ర (మై భారత్) వారి సహకారముతో శనివారం ఎద్దుల వెంకటసుబ్బమ్మ బాలికల మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలకు ఉచితంగా వాలి బాల్, ఫుట్ బాల్, వాలి బాల్ నెట్ ఇతర ఆట సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణ మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్ర కడప వారు విద్యార్థులను క్రీడారంగంలో రాణించడానికి ఇటువంటి ఆట వస్తువులు పంపిణీ చేయడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు లక్ష్మీ దేవి, సంస్థ సభ్యులు మాకం లక్ష్మీ నరసింహులు పాల్గొన్నారు.

## మండల యుటిఎఫ్ కార్యవర్గం ఏకగ్రీవం

ములకలచెరువు డిసెంబర్ 20 ప్రభాతవార్త

ములకలచెరువు మండల యుటిఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శనివారం మండల కేంద్రంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆదినారాయణ అధ్యక్షతన కార్యవర్గ ఎన్నిక సమావేశం నిర్వహించారు. మండల ప్రెసిడెంట్ గా వెంకటరమణ కార్యదర్శిగా బావా జాన్ లు ఎన్నికయ్యారు. జిల్లా ప్రచురణల కమిటీ కన్వీనర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ శరవేగంగా మారుతున్న విద్యా విధానానికి అనుగుణంగా ఉపాధ్యాయులు సంసిద్ధులు కావాలని ,డిజిటల్ విద్య తోపాటు ప్రభుత్వం ప్రవేశపెట్టే ఆధునిక పద్ధతులు అలవర్చుకొని బోధన సాగించాలని అన్నారు. అనంతరం యుటిఎఫ్ మండల అధ్యక్షుడి వెంకటరమణ, కార్యదర్శిగా బావాజన్, గౌరవ అధ్యక్షులుగా నర్సి రెడ్డి, సహాధ్యక్షులుగా వెంకటరమణ, జిల్లా కౌన్సిలర్లుగా ఆనంద రెడ్డి, సిద్ధారెడ్డి, హరిబాబు, మండల కార్యదర్శిగా ప్రభావతి, రఫీ, రాధిక, కవిత, రామచంద్రలను ఎన్నుకున్నారు.

## సొంత ఆదాయ వనరులపై శిక్షణ తరగతులు



కలికిరి, డిసెంబరు 20, ప్రభాతవార్త:

సొంత ఆదాయ వనరులపై పంచాయతీ కార్యదర్శులకు, వీఆర్వోలకు, సచివాలయ సిబ్బందికి శిక్షణ తరగతులు ఎంపీడీవో భానుమూర్తి రావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్క గ్రామ పంచాయతీ అధికారి తమ బయోడేటాతో పాటు అకౌంట్, పాన్, ఆధార్, మొబైల్ నంబర్లను నమోదు పత్రంలో తప్పక వివరాలను పూర్తి చేయాలని తెలిపారు. సామిత్వ, ఆన్‌లైన్ విధానంపై అవగాహన కలిగి ఉండాలని సొంత వనరుల అభివృద్ధిపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి వారి వివరాలను పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎస్ జీడబ్ల్యూ డిప్యూటీ ఎంపీడీవో వినయ్‌కుమార్, స్వచ్ఛ భారత్ మిషన్ మండల రిసోర్స్‌కోఆర్డినేటర్ శంకర్, రీసోర్స్ పర్సన్‌లు నవాజుల్లా, సర్దార్, పంచాయతీ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 20, ప్రభాత వార్త



పోలీసుల కోసం రోటరీ ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని డిఎస్పీ పూతి భావన తెలిపారు. శనివారం స్థానిక గాంధీ రోడ్డు లోని రోటరీ క్లబ్ కార్యాలయంలో పోలీసుశాఖలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు రోటరీ కంటి ఆసుపత్రిలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరాన్ని ప్రొద్దుటూరు ఉప ప్రాంతీయ పోలీసు అధికారిని పి భావన ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పీ భావన మాట్లాడుతూ పోలీసు శాఖలో విధులు నిర్వహించే సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు రోటరీ కంటి ఆసుపత్రి నందు ఉచిత కంటి పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రొద్దుటూరు పరిధిలోని పోలీసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ట్రస్ట్ ప్రెసిడెంట్ ఎంవిఎన్ ప్రభు మాట్లాడుతూ రోటరీ కంటి ఆసుపత్రి సేవాభావంతో ఏర్పాటు చేసిందన్నారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ "సేవే లక్ష్యం రోటరీ ధ్యేయం" అన్న నినాదంతో రోటరీ సేవలు సమాజంలోకి విస్తృత పరుస్తూ సమాజాన్ని రోటరీకి పరిచయం చేస్తూ ఈ సేవా కార్యక్రమాలను విస్తృతంగా కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు ఎం నాగభూషణం పి వంశీనాథ్ డి రామాంజనేయులు ఎం రాజగోపాల్ ఎస్సైలు సంజీవరెడ్డి శ్రీనివాసులు రాఘవేంద్రారెడ్డి అరుణ్ రెడ్డి రాజు భాస్కర్ వెంకటరమణ రోటరీ ట్రస్ట్ ప్రెసిడెంట్ ఎం వి ఎన్ ప్రభు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి ట్రస్ట్ సెక్రెటరీ జాకీర్ అహ్మద్ రోటరీ క్లబ్ సెక్రటరీ షేక్ బాబా ట్రెజరర్ దొంతు బాలాజీ ట్రస్ట్ మాజీ ప్రెసిడెంట్ కోట శివకుమార్ పి డి జి సాధు గోపాలకృష్ణ రొటేరియన్స్ డాక్టర్ రాజా రామ్ జి రాజా రామ్ మోహన్ రెడ్డి టీ బాల సూర్యరావు గుర్రం రామకృష్ణ కొవ్వూరు రవికుమార్ రెడ్డి కమ్మర మల్లికార్జున పాలగిరి ఖాదర్ భాష సాదు సందీప్ కృష్ణ సిబిఐటి కళాశాల నోవా రోటరాక్ట్ క్లబ్ సభ్యులు పోలీస్ శాఖ సిబ్బంది రోటరీ కంటి ఆసుపత్రి సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో 174 మంది ఎంపిక

మైదుకూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో మైదుకూరు మేధా డిఫెన్స్ అకాడమి నందు జాబ్ మేళా నిర్వహించగా నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా జిల్లాలో నిర్వహిస్తున్న జాబ్ మేళా కార్యక్రమాల్లో విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ జాబ్ మేళాలో హెటిరో డ్రగ్స్, శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్, గ్రీన్ టెక్, ఎల్ యం ఎస్, కియా, ఏ ఐ ఎల్ డిక్షన్, చానల్ ప్లే వంటి 16 కంపెనీలు పాల్గొన్నారు దాదాపు 800 నియామకాలు ఉన్నాయి కావున, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఉద్యోగ జాబ్ మేళాలో నిరుద్యోగ యువత 416 మంది రిజిస్ట్రేషన్ చేసుకుని హాజరు కాగా వారిలో 174 మంది సెలెక్ట్ అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి బాబు, ధనపాల జగన్, ఆర్ శ్రీనివాసులు, కోన సుబ్బారావు,పాలమాబు, టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టూ టౌన్ పోలీస్ స్టేషన్ ను డిఎస్పీ తనిఖీ

మదనపల్లె క్రైమ్, డిసెంబర్ 20 ప్రభాతవార్త.

మదనపల్లె టూ టౌన్ పోలీస్ స్టేషన్ ను శనివారం డీఎస్పీ మహేంద్ర ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి కేసుల దర్యాప్తు ను వేగవంతం చేయాలని ఆదేశించారు. రౌడీషీటర్లు, అనుమానితులపై నిరంతరం నిఘా పెట్టాలని సూచించారు. రాత్రుల్లో గస్తీని పెంచాలని, స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల స్నేహ పూర్వకంగా మాట్లాడి, పోలీసు వ్యవస్థ పై నమ్మకం కలిగించేలా ప్రవర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజారెడ్డి, ఎస్సై రహీముల్లా, రామాంజనేయులు, ఏఎస్ఐలు ఇమామ్ సాహెబ్, రమణ సిబ్బంది పాల్గొన్నారు.

## పలు వాహనాల తనిఖీ

రామసముద్రం డిసెంబర్ 20 ప్రభాతవార్త

మండలంలో ఆర్టీవో శివలింగయ్య శనివారం పలు వాహనాలను తనిఖీ చేశారు. వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి వాహనదారు లు వద్ద ఉన్న లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ పత్రాలను పరిశీలించారు. సరైన పత్రాలు లేని 2 వాహనాలకు సీజ్ చేసి జరిమాన విధించారు. ఆర్టీవో శివలింగయ్య వాహన దారులతో సమావేశం నిర్వహించి ప్రతి ఒక్క వాహనదారులు సరైన పత్రాలను వాహనంలో ఉంచుకోవాలని ద్విచక్ర దారులు హెల్మెట్ ధరించి వాహనం నడపాలన్నారు. ఈ తనిఖీలో ఎస్సై దిలీప్ కుమార్ కానిస్టేబుల్ బాలాజీ సిబ్బంది ఉన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమం

రామసముద్రం డిసెంబర్ 20 ప్రభాతవార్త



స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం ప్రతి నెల మూడవ శనివారం రోజున నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాలు మేరకు శనివారం మండల కేంద్రంలో అధికారులు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పారిశుద్ధ కార్మికులు జడ్పీ హైస్కూల్ నుండి ప్రధాన ఉపాధ్యాయులు చిట్టి బాబు ఉపాధ్యాయులు పాఠశాల నుండి ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ సర్కిల్ మానవహారం చేసి ప్రతిదుకాణంకి వెళ్లి ప్లాస్టిక్ నిర్మూలన పై దుకాణ యజమానులకు అవగాహన కల్పించి పారిశుద్ధ పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం చిట్టి బాబు, బిజెపి కృష్ణమూర్తి, జి కె. చంద్ర స్కూల్ కమిటీ చైర్మన్ చాంద్ బాషా, మహిళా పోలీస్ శారద పంచాయతీ సెక్రటరీలు మునిస్వామి నాయక్,రెడ్డిశేఖర్ సచివాలయ, అంగన్వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెట్లను నాటుదాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

సుండుపల్లె, డిసెంబర్ 20,ప్రభాతవార్త :



మండల పరిధిలో ని కస్తూరి బాయ్ పాఠశాల నందు మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర లో భాగంగా మండల టి డి పి అధ్యక్షుడు చప్పిడి. రమేష్ నాయుడు ఆధ్వర్యంలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛంద్ర ప్రదేశ్ తీర్చి దిద్దాలని, పరిసరాలు అపరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఏం ఇ ఒ రవీంద్ర నాయక్ మరియు ఎస్ ఒ శివ శృతి మాట్లాడుతూ మంచి ఆలోచన లు ఆరోగ్యావంతమైన సమాజ అభివృద్ధి కి తోడ్పాడతాయని తెలియజేసారు. పిల్లల చేత పర్యావరణ ప్రతిజ్ఞ చేయించి చెట్లను నాటుదాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం చెట్లను రక్షిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదాన్ని పిల్లల చేత పలికించారు. ఈ కార్యక్రమం లో కెజిబివి స్టాఫ్ పాల్గొన్నారు.

APSPDCL మైదుకూరు డివిజన్ 33/11 KV నంద్యాలంపేట సబ్ స్టేషన్ నందు మెయింటెనెన్స్ చేయుట కొరకు ఐటి (ఎలక్ట్రికల్) పాసైన అభ్యర్థులు కావలెను. (స్థానికులకు మాత్రమే) ITI (ఎలక్ట్రికల్) పాసైన అభ్యర్థులు ఈ క్రింద కాంట్రాక్టరుని సంప్రదించగలరు.
K.G.P. CONSTRUCTION
Cell: 9441009010.

# ఇంటర్ నూతన పరీక్ష విధానంపైన అవగాహన సదస్సు

**ఎడ్యుకేషన్ డిసెంబర్ 20 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని 2025-26 సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ సిలబస్‌లోను, పరీక్ష విధానంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. నగరంలోని సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాలలో శనివారం ఉదయం ఆర్ఐఓ టిఎన్ వి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ విద్యా మండలి సిలబస్ లోను, పరీక్ష విధానంలోనూ తెచ్చిన సమూల మార్పులపై కళాశాల యాజమాన్యాలు, ప్రిన్సిపల్, అధ్యాపకులకు అవగాహన కల్పించుటకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఇంటర్మీడియట్ విద్యా మండలి అధికారి జయ సుబ్బారెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్(ERTW ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అధికారి జయ సుబ్బారెడ్డి, మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను పెంచడానికి, ప్రయోగాత్మక నైపుణ్యాలను పెంపొందించేలా, నూతన సిలబస్ ప్రవేశ పెట్టడం జరిగిందని, అందుకు అనుగుణంగా మార్చి 2026లో జరిగే పబ్లిక్ పరీక్షల విధానంలో కీలక మార్పులు అమలు కానున్నాయి. ఐపీఈ 2026 పబ్లిక్ పరీక్షలలో రెండవ సంవత్సర విద్యార్థులకు పాత విధానంలోనే పరీక్షలు కొనసాగుతాయని, మొదటి సంవత్సరం విద్యార్థులకు మాత్రం పూర్తిగా కొత్త విధానంలో జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా పరీక్షల విధానం అమలు చేయబడుతుందని తెలియజేశారు. ఈ సంవత్సరం నుంచి బయాలజీ పేరుతో ఒకే పరీక్ష 85 మార్కులకు ఉంటుందని, విద్యార్థులు ఒకేరోజు రెండు విడివిడి సమాధాన పత్రాలలో బయాలజీ మరియు జువాలజీ కి సంబంధించిన సమాధానాలు విద్యార్థులు రాయాల్సి ఉంటుందని జయసుబ్బారెడ్డి తెలియజేశారు. ఎంపీసీ విద్యార్థులు బయాలజీని అడిషనల్ సబ్జెక్టుగా, బైపీసీ విద్యార్థులు గణిత సబ్జెక్టును అడిషనల్ సబ్జెక్టుగా ఎంచుకొని ఎం బైపీసీ సర్టిఫికెట్ను పొందవచ్చని తెలియజేశారు. గత సంవత్సరం ఉన్న సెకండ్ లాంగ్వేజ్ స్థానంలో, ఎలక్టివ్ సబ్జెక్టులుగా విద్యార్థులు తమకు నచ్చిన సబ్జెక్టులను ఎంపిక చేసుకోవచ్చున్నారు. IPE 2026 పబ్లిక్ పరీక్షలను ముందస్తుగా అనగా ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24 వరకు నిర్వహిస్తున్నట్లు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి వెంకటేశ్వర్లు తెలియజేశారు.



## ఇ -పంట నమోదు తప్పనిసరి

**తొండూరు డిసెంబర్ 20 ప్రభాతవార్త :**



మండల వ్యాప్తంగా ప్రస్తుతం సాగులో ఉన్న ప్రతి పంటను పంట నమోదు చేయించుకో వాలని మండల వ్యవసాయ అధికారి కే.రాజు తెలిపారు. పంట నమోదు చేయడానికి వీలుగా రైతులు రైతు సేవా కేంద్రాల సిబ్బందికి సహకరించాలన్నారు. పంట నమోదులో ఎలాంటి అవకతవకలు లేకుండా ఖచ్చితంగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. మండల, జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు తనిఖీలు నిర్వహిస్తారని వ్యత్యాసాలు కనిపిస్తే చర్యలు తీసుకుంటారన్నారు. పంట నమోదు ఆదారంగానే పంట నష్ట పరిహారం, వడ్డీ లేని రుణాలు, పంట బీమా లాంటి పథకాలకు అర్హులవుతారన్నారు. అలాగే రైతులు వేసిన పంటకు క్రాప్ ఇన్సూరెన్స్ కట్టుకోవాలి ఈ నెల 31 వరకు గడువు పెంచారు. కావున ప్రతి రైతు దీనిని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలి

**లక్కిరెడ్డిపల్లి; డిసెంబర్ 26, ప్రభాతవార్త**



మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని లక్కిరెడ్డిపల్లి సిఐ కృష్ణంరాజు నాయక్ పేర్కొన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణంలో పోలీస్ సిబ్బందిచే స్వచ్ఛ భారతి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శ్రమించాలని శ్రమ వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రతతో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుందన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఉన్న పిచ్చిమొక్కలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏవైనా మార్పులు ఉంటే సర్వే చేసుకోండి

**లక్కిరెడ్డిపల్లి డిసెంబర్ 20 ప్రభాతవార్త**



మనం మనము కొనిన పొలాలు ప్లాట్లు స్థలాలు మార్పులు చేర్పులు ఉంటే స్వామిత్వ సర్వే ద్వారా కొలతలు సరిచేసుకోవచ్చు అని ఎంపీడీవో రెడ్డయ్య పేర్కొన్నారు. శనివారం బి ఎర్రగుడి పంచాయతిలో నిర్వహించిన స్వామిత్ర గ్రామసభలో ఆయన మాట్లాడుతూ గతంలో స్థలాలకు కొలతలు సక్రమరాక మధ్యలో ఆగిపోయి కోర్టులో పెండింగ్ ఉన్నటువంటి వాటికి ఆ ప్లాట్ ఏరియా సమీత్వ ద్వారా మార్పులు చేసుకోవచ్చన్నారు. సమస్య ఉన్నవారు స్థానిక తాసిల్దార్‌కు అప్పిలు చేసుకోవాలన్నారు. రెవెన్యూ సిబ్బంది ఆ ప్లాట్లు వద్దకు వచ్చి సర్వే నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రెడ్డయ్య డిప్యూటీ ఎంపీడీవో ఉషారాణి పంచాయతీ సెక్రెటరీ సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

**సంబేపల్లి డిసెంబర్ 20 ప్రభాతవార్త**



విద్యార్థులు కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని మోటకట్ల హైస్కూల్ క్లస్టర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు చప్పిడి పద్మజ కోరారు. శనివారం క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశంలో గ్యారెంటీ ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి) సాధన కోసం 75 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించిన పుస్తకాలను ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబరు 8 నుండి ప్రారంభమైన 75 రోజుల కార్యాచరణ ప్రణాళిక మార్చి 24 వరకు ఉంటుందన్నారు. ఈ కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలుపరిచి ప్రతీ విద్యార్థి తెలుగు, పరిసరాల విజ్ఞానంలో ధారాళంగా చదవడం, రాయడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలను పూర్తి స్థాయిలో నేర్చుకునేలా శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కాంప్లెక్స్ జాయింట్ సెక్రటరీ ఖాదర్ వలీ, రిసోర్స్ పర్సన్స్ పీరయ్య, దొరస్వామి నాయుడు, సుమిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా బాస్ ఆవిర్భావ దినోత్సవం.

**బి కొత్తకోట డిసెంబర్ 20 ప్రభాతవార్త ః**



మండలంలో శనివారం బాస్ ప్రతినిధులు బాస్ 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం బి కొత్తకోట జ్యోతి చౌక్ వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి టపాసులు పేల్చి, కేక్ కట్ చేసి సభ్యులకు పంచిపెట్టి అనంతరం బాస్ జెండా ఆవిష్కరించి జై భీమ్ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బాస్ ప్రతినిధులు మాట్లాడుతూ బాస్ ఆధ్వర్యంలో గత 13 సంవత్సరాలు ప్రజా సమస్యల పోరుబాటలో అలుపెరగని పోరాటం చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బాస్ సభ్యులు సింగన్న, సచిన్, పలక వెంకటేష్, రామాంజి, గంగాద్రి, బండి రమణ, నరసింహులు, బాబు, రాధాకృష్ణ, విజయ్, కట్లు మండి బాబు, అలివేలమ్మ, నక్కా మహేష్,షీనా, గోవిందు, ఆటో ఆంజి, పూల షఫీ, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభల ఫోస్టర్లు ఆవిష్కరణ

**మదనపల్లె, డిసెంబర్ 20 ప్రభాతవార్త :**

పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో శనివారం పౌరహక్కుల సంఘం 20వ రాష్ట్ర మహాసభల ఫోస్టర్లను ఆవిష్కరించారు. అన్నమయ్య, చిత్తూరుజిల్లా కార్యదర్శి వి.నాగేశ్వర్‌రావుతో పాటు కార్యకర్తలు సిద్దేశ్వరసాంబ, ఎన్‌వి.ప్రసాద్, శివయ్యలు పోస్టర్ల ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ పౌరహక్కుల సంఘం 20వ రాష్ట్ర మహాసభలను తిరుపతిలోని సిపిఐ కార్యాలయంలో జనవరి 10, 11 రెండు రోజులు పాటు జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు ప్రజలు, మేధావులు తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు.

## స్వచ్ఛ ఆంధ్ర సాధనలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం

**తంబళ్లపల్లె డిసెంబర్ 20 ప్రభాతవార్త ః**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని స్పెషల్ ఆఫీసర్, జిల్లా డ్వామా పీడీ వెంకటరత్నం పిలుపునిచ్చారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అధికార యంత్రాంగంతో ఎంపీడీవో కార్యాలయం నుండి తంబళ్లపల్లె పురవీధుల్లో పరిశుభ్రత పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పారిశుద్ధం పాటించి గ్రామాల్లో సేకరించిన తడి పొడి చెత్తతో ఎరువు తయారీ చేసి ఆదాయ వనరుగా మార్చాలని ఇందుకు ప్రతి ఒక్కరు సహకరిస్తామని అందరి చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఏపీ డి నందకుమార్ రెడ్డి,ఏవో థామస్ రాజా, డిప్యూటీ ఎంపీడీవోలు మారుతీ కుమార్, ప్రసాద్, ఏఈలు వినోద్ కుమార్, వెంకటరమణ, సుజాత, కార్యదర్శి శ్రీనివాసరావు, తెలుగు యువత నాయకుడు నరసింహులు, ఉపాధి ఈసి మహేష్, ఉపాధి హామీ, ఐకెపి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పంచాయతీ నిధులు దుర్వినియోగం కారాదు

**తంబళ్లపల్లె డిసెంబర్ 20 ప్రభాతవార్త ః**



మండలంలోని పంచాయితీల ఆదాయం పెంచి ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేయకుండా కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ వినోద్ కుమార్ సూచించారు. శనివారం ఏవో థామస్ రాజా ఆధ్వర్యంలో రాష్ట్రీయ గ్రామీణ అభియాన్ అభివృద్ధి ప్రణాళికపై మండలంలోని సచివాలయ సిబ్బందితో జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ పంచాయితీల ఆదాయ వనరులు పెంపునకు సాంకేతిక వ్యూహాలు వివరించారు. పంచాయతీలకు వచ్చిన 16వ ఆర్థిక ప్రణాళిక నిధులు తాగునీరు, పారిశుద్ధ్యనికి పెద్దపీట వేయాలని పంచాయతీలోని ప్రతి పైసా ప్రజా సమస్యల పరిష్కారానికి ఖర్చు చేయాలని సూచించారు. మండలంలో తాగునీటి సమస్యలపై ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ సమీక్షలో డిప్యూటీ ఎంపీడీవోలు మారుతీ కుమార్, ప్రసాద్, మండలంలోని కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకానికి స్వస్థి పలుకుదాం

**మదనపల్లె, డిసెంబర్ 20 ప్రభాతవార్త :**



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్లాస్టిక్ వాడకానికి స్వస్థి పలుకుదామంటూ కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి తెలిపారు. శనివారం కురవంక గ్రామ పంచాయితీ పరిధిలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు ప్లాస్టిక్ వల్ల జరిగే నష్టం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకానికి స్వస్థి పలికి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపుదామన్నారు. అంతేకాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని చెత్తను చెత్త కుండీల్లోనే వేయాలన్నారు. స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్రలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రతిరోజూ పంచాయితీ కార్మికుల చేత తడి,పొడిచెత్తను సేకరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

## బహిరంగ క్షమాపణ చెప్పాలి

**ముస్లిం ఐక్యవేథిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ బాషా**

**మదనపల్లె, డిసెంబర్ 20 ప్రభాతవార్త :**


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

ఓ మహిళా డాక్టర్ హిజాబ్‌ను తొలగించడం అంటే మహిళ వ్యక్తిగత స్వేచ్ఛపై దాడి చేయడమేనని, బీహార్ ముఖ్యమంత్రి నితిష్‌కుమార్ ముస్లిం మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ముస్లిం ఐక్యవేధిక కడప, అన్నమయ్య జిల్లాల అధ్యక్షులు డాక్టర్ ఎస్‌కె.బాషా డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ బీహార్ ముఖ్యమంత్రి వ్యవహారంపై తీవ్రంగా ఖండించారు. దేశంలోనే ముస్లిం మహిళలతో పాటు హిందువులు, మహిళా యువతులు కూడా తన మొఖాన్ని దాచుకోవడానికి హిజాబ్‌తో పాటు వివిధ పద్ధతులు పాటిస్తారన్నారు. మహిళా డాక్టర్‌కు బాధ్యతలు అప్పగించడానికి నియామకం పత్రం అప్పగించే సమయంలో ఆమె మొఖం కనిపించే విధంగా ఉండాల్సి ఉంటే మహిళా సిబ్బంది ద్వారా హిజాబ్‌ను తీయమని చెప్పి ఉండాల్సి ఉందన్నారు. మహిళలకు సంబంధించి ముఖ్యమంత్రి వ్యవహారశైలి సరైంది కాదన్నారు. ఇలాంటి పద్దతిని మహిళా సమాజం ఒప్పుకోదన్నారు. మహిళ డాక్టర్లకు ఆయన క్షమాపణ చెప్పాలన్నారు. ముస్లిం కుటుంబాల్లో ఆనవాయితీగా హిజాబ్ ధరించడం కొనసాగుతూ వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అకడమిక్ ఖాదర్‌బాషా, కార్యదర్శి సయ్యద్ సమీరుద్దీన్, ప్రతినిధులు చాంద్‌బాషా, ముజీబ్, యాసన్‌బాషాలు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై అవగాహన ర్యాలీ

**ముద్దనూరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త:**

మండల అభివృద్ధి అధికారిని రాధాకృష్ణ వేణి ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బందికి శనివారం నాడు గ్రామపంచాయతీ కార్యాలయావరణలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంపై సమావేశాన్ని నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనరసింహులు తెలిపారు. అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంపై అవగాహన ర్యాలీ చేపట్టి పాత బస్టాండ్ కూడలిలో పరిసరాల పరిశుభ్రతపై ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు, సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.




## పోలీసుల వేధింపులు భరించలేకున్నాం

**బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్**

**మదనపల్లె, డిసెంబర్ 20 ప్రభాతవార్త :**



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న దృశ్యం

పోలీసుల వేధింపులు భరించలేకపోతున్నామంటూ బారతీయ అంబేద్కర్ సేన(బాస్) వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ కన్నీటి పర్యాంతంతో ఆవేధన వ్యక్తం చేశారు. శనివారం బెంగుళూరురోడ్డులోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసుల వేధింపులు రోజు రోజుకు తమపై ఎక్కువ అవుతున్నాయంటూ, మమ్మల్ని బతకనీవ్వండి లేకుంటే ఒక్కసారిగా చంపివేయండి ఇలా నిత్యం వేధింపులతో భరించలేకున్నామంటూ తెలిపారు. అంబేద్కర్ 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురష్కరించుకొని పట్టణంలో ర్యాలీలు, జెండాల ఆవిష్కరణకు అనుమతి ఇవ్వకపోగా 20మందితో మాత్రమే ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవాలని పోలీసులు ఆంక్షలు విధించారన్నారు. డ్రోన్ కెమరాలు ఎగురవేసి ఇబ్బందులకు గురిచేశారన్నారు. బాస్ జెండావిష్కరణ చేయకుండా వెనుదిరగాల్సి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎస్‌సి, ఎస్‌టిలకు తగు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే జనవరి 26న ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకునేందుకు కార్యాచరణ సిద్దం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో బాస్ నాయకులు ముత్యాల మోహన్, నీరుగట్టురమణ, రెడ్డప్ప, జివి.రమణ, గంగాధర్, శశిధర్, రెడ్డిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హజ్ మార్గదర్శకాలను తప్పని సరిగా పాటించాలి

**ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త**



హజ్ మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని అల్ నూర్ ట్రావెల్స్ వ్యవస్థాపకుడు అబూబాయ్‌గారి షేక్ చాంద్‌బాష తెలిపారు. శనివారం స్థానిక గాంధీరోడ్డులోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ హజ్ యాత్రికుల భద్రతా దృష్ట్యా ప్రతి ఒక్క హజ్ యాత్రికుడు హజ్ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. తాము ఆల్‌నూర్ ట్రావెల్స్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా హజ్ యాత్రను విజయవంతంగా నిర్వహిస్తూ వస్తున్నామని, ప్రస్తుతం కేవలం పూర్తి ఆరోగ్యంగా ఉన్న వారు మాత్రమే యాత్రకు సిద్ధం కావాలని, 12 సంవత్సరాల లోపు పిల్లలు హజ్ యాత్ర చేసేందుకు మంత్రిత్వ శాఖ అనుమడించడం లేదని వివరించారు. కావున ప్రతి ఒక్కరూ ఈ మార్గదర్శకాలను గమనించాలని వివరించారు. అదే విధంగా ప్రపంచంలోనే అతి పెద్ద ధార్మిక సమూహాలలో హజ్ యాత్రకు విశిష్ట స్థానం వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అబూబాయ్‌గారి అబ్దుల్ రహ్మాన్, అబూబాయ్ గారి సాధిక్ పాల్గొన్నారు.

## పోలియోను విజయవంతం చేయాలి

**తొండూరు డిసెంబర్ 20 ప్రభాతవార్త :**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సుభాషిణి ఆధ్వర్యంలో సిబ్బంది మరియు బాసర పాఠశాల విద్యార్థులతో పల్స్‌పోలియో నినాదాలతో, నిండు జీవితానికి రెండు చుక్కలు, పదండి ముందుకు పోలియో మందుకు పోలియో లేని గ్రామం మా లక్ష్యం లాంటి నినాదాలతో తొండూరు పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అలాగే బస్టాండ్ యందు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఆదివారం అన్ని గ్రామాల యందు ఏర్పాటు చేసిన పల్స్ పోలియో బూతుల యందు అప్పుడే పుట్టిన బిడ్డనుండి 5 సంవత్సరం ల పిల్లందరికీ పోలియో చుక్కలు వేయించాలని, అన్ని శాఖలు సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని. ఉదయం 7 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు పోలియో బూతులు పని చేస్తాయని తెలిపారు. ఇందులో కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని విజయ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మల్లయ్య, ఆరోగ్యకార్యకర్త నాగేశ్వరీ, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదాయ వనరుల పెంపుపై దృష్టి సారించండి

**బి .కొత్తకోట డిసెంబర్ 20 ప్రభాతవార్త ;**



మండలంలోని పంచాయతీల ఆదాయ వనరులు పెంపుపై కార్యదర్శిలతో పాటు సచివాలయ సిబ్బంది దృష్టి సారించాలని ఎంపీడీవో అబ్దుల్ షుకూర్ సూచించారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో రాష్ట్రీయ గ్రామీణ స్వరాజ్ అభియాన్ 2025-26 అభివృద్ధి ప్రణాళికపై సచివాలయ ఉద్యోగులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పంచాయతీల పరిధిలో అధికార యంత్రాంగం ఆదాయం దృష్టి సహరించి ఆదాయం పెంచుకునేందుకు సాంకేతిక వ్యూహాలు అమలు చేసి వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. పంచాయతీలలో తాగునీరు, పారిశుద్ధం, వీధిలైట్లు, వైద్యం, ఉపాధి సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పరిష్కారానికి సహకరించాలన్నారు. పంచాయతీలకు వచ్చే ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా ప్రజల సమస్యల పరిష్కార అభివృద్ధి పనులకు వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆర్థిక వనరులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సమీక్ష

**పెద్దమండెం డిసెంబర్ 20 ప్రభాతవార్త**



మండలంలో శనివారం జరిగిన స్వచ్ఛ భారత్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. మండలంలో స్వచ్ఛత పాటించాలని వ్యర్థాలను తొలగించాలని అలాగే మండల స్థాయిలో ఆర్థిక వనరులపై ప్రత్యేక దృష్టి పెట్టి సమకూర్చుకోవాలని ఎంపీడీవో శ్రీధర్ దిశా నిర్దేశం చేశారు. అలాగే ప్లాస్టిక్ రహిత మండలంగా కార్యదర్శులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. మండలంలో స్వామిత్వపై ప్రజల ఇండ్ల సర్వేలపై దృష్టి పెట్టి దృష్టి పెట్టి ప్రజలకు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో విమల కుమారి మండల స్థాయి అధికారులు హౌసింగ్ ఏఈ అక్రమ్ ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

**తంబళ్లపల్లె డిసెంబర్ 20 ప్రభాతవార్త ః**



మండలంలో అధికారులు తమ శాఖల పనితీరుపై చొరవచూపి సమస్యల పరిష్కరించాలని స్పెషల్ ఆఫీసర్, జిల్లా డ్వామా పీడి వెంకటరత్నం సూచించారు. శనివారం ఆయన మండలంలో పలు ప్రాంతాలలో సుడిగాలి పర్యటన చేశారు. ఆయన ఏపీ డి నందకుమార్ రెడ్డితో కలిసి ఎర్రసాని పల్లెలో ప్రకృతి వ్యవసాయం పంట సాగును పరిశీలించి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచాలన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి ప్రతి జాబ్ కార్డు కలిగిన వ్యక్తికి పని కల్పించాలన్నారు. సచివాలయం సందర్శించి రికార్డులు పరిశీలించి పారిశుద్ధంపై దృష్టి సారించాలని హెచ్చరించారు. అనంతరం మల్లయ్య కొండ కింద పండ్ల తోటల ప్లాంటేషన్, కరువు పనులు పరిశీలించారు. అనంతరం మల్లయ్య కొండ శివాలయంలో మహా శివుని దర్శించి పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఏవో థామస్ రాజా, కార్యదర్శి శ్రీనివాసరావు, వీఆర్వో వెంకటరమణ, పద్మావతి, భాస్కర్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తం ఉండాలి

**ఓబులవారిపల్లి డిసెంబర్ 20 ప్రభాతవార్త**



వాహనదారులు ద్విచక్ర వాహనలు నడిపే వ్యక్తులు రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని ఓబులవారిపల్లి ఎస్సై మహేష్ సూచించారు. శనివారం ఆయన తన సిబ్బందితో ఓబులవారి పల్లి మండలంలోని. కడప చెన్నై ప్రధాన రహదారి మొక్క వారి పల్లి క్రాస్ రోడ్డు వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే డ్రైవర్లు అలాగే వ్యాపారులు వారి వారి కూలీలను పనులు ముగించుకొని వెళ్లేటప్పుడు సురక్షితంగా బస్సులలో ప్రయాణించాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఓబులవారిపల్లి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## చెరువు నుంచి మట్టి తరలింపు

**ఓబులవారిపల్లి డిసెంబర్ 20 ప్రభాతవార్త**

ఓబులవారిపల్లి మండలం కడప చెన్నై ప్రధాన రహదారి విద్యుత్ సబ్స్టేషన్ కొర్లకుంటకు వెళ్లే రోడ్డు పక్కన ఉన్న చెరువులు అందరూ వ్యక్తులు అనుమతులు లేకుండా అక్రమంగా మంత్రాలతో మట్టితో వెళ్తున్నట్టు మన ఊరు ఆరోపిస్తున్నారు ప్రభుత్వానికి గండి కొడుతూ కొంతమంది యదేచ్ఛగా పలుచోట్ల మట్టిని తరలించి చేసుకుంటున్నారని ఆరోపణలు లేకపోలేదు.

## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోండి..

**ఓబులవారిపల్లి డిసెంబర్ 20 ప్రభాతవార్త**




మండల కేంద్రమైన ఓబులవారిపల్లిలో స్వచ్ఛభారత్ పై మరియు ఎస్ఏ ఎస్ఏ కార్యక్రమాలపై ర్యాలీ నిర్వహించి ప్రజలకు స్వచ్ఛభారతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఓబులవారిపల్లిలో శనివారం ర్యాలీ నిర్వహించి అపరిశుభ్రతను లేకుండా చూసి పరిశుభ్రతను పాటించి అనారోగ్యాలను పార. ఎంపీడీవో విద్యా రావు సూచించారు. వ్యాలీ మానవహారం చేపట్టి చెత్తను సేకరించి గ్రామాల్లో అపరిశుభ్రత లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ కో నిరక్ష్యానికి రైతు బలి

**మదనపల్లె క్రైమ్, డిసెంబర్ 20 ప్రభాతవార్త.**

మదనపల్లె మండలానికి చెందిన ఓ రైతు ట్రాన్స్ కో అధికారుల నిరక్ష్యానికి మృతి చెందాడు. శనివారం జరిగిన ఈ విషాదకర సంఘటన పై కుటుంబీకుల కథనం మేరకు.. యనమలవారిపల్లికి చెందిన రైతు వై.చంద్రశేఖర్ (56), ఆవులకు గడ్డి కోసుకునేందుకు ఊరికి సమీపంలో ఉన్న తన వ్యవసాయ పలం వద్దకు వెళ్లాడు. రెండు రోజులక్రితం ట్రాన్స్ కో సిబ్బంది విద్యుత్ మరమ్మత్తులు చేసి నిరక్ష్యంగా విద్యుత్ తీగలను కింద పడేశారు. ఆ విద్యుత్ వైర్లకు కరెంటు సరఫరా రావడంతో గడ్డి కోస్తున్న రైతు చంద్రశేఖర్ ఒక్కసారిగా కరెంట్ షాక్‌కు గురై కుప్పకూలిపోయాడు. ఎంతసేపటికి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెళ్లి పరిశీలించగా మృతి చెంది పడి ఉన్నాడు. వెంటనే కరెంట్ సరఫరా నిలిపివేయించి తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ట్రాన్స్ కో సిబ్బంది నిరక్ష్యం వల్ల ఓ రైతు బలయ్యాడని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## స్వంత వనరుల సేకరణపై సమావేశం

**చిన్నమండెం డిశంబర్ 20 ప్రభాతవార్త:**



మండలంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శనివారం ఎంపీడీఓ ఆనారాయణ అధ్యక్షతన ఓయస్ఆర్ (ఓన్‌సోర్స్ రెవెన్యూ) మీద అనగా పంచాయతీకి స్వంత వనరులు సేకరించడం మీద అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీలలో స్వంత నిధులు ఎలా సేకరించాలనే దానిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సి. శ్రీధర్‌కుమార్‌రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో (GSWS, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్వేయర్లు, వీఆర్ఓలు పాల్గొన్నారు.

## బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా వెంకటసాయి పరశురాం

**గాలివీడు, డిసెంబర్ 20(ప్రభాతవార్త):**



అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్‌సీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రంలోని పక్కీరారెడ్డిగారిపల్లెకు చెందిన బండి వెంకటసాయి పరశురాంను నియమించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. వైసీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వైకాపా కార్యాలయం నుంచి విడుదలైన జాబితాలో ఆయనకు చోటు దక్కింది. ఈ సందర్భంగా బండి వెంకటసాయి పరశురాం మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి, రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్‌రెడ్డి, మండల అధ్యక్షులు మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి, మైనార్టీ నాయకులు ఎస్‌కేకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పటిష్టతకు అహర్నిశలు కృషిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

## రాజ్యాంగం, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**గాలివీడు, డిసెంబర్ 20(ప్రభాతవార్త):**



విద్యార్థులు చిన్న వయసు నుంచే రాజ్యాంగం, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని భారత న్యాయవాదుల సంఘం కడప, అన్నమయ్య జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆనంద్‌కుమార్ అన్నారు. భారత న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో గాలివీడులోని రవిచంద్ర గౌతమ్ పాఠశాలలో శనివారం "రాజ్యాంగం-చట్టాలపై" అనే అంశంపై చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అన్ని కులాలు, మతాలకు పవిత్ర గ్రంథం లాంటిదని, చట్టాలపై అవగాహన వల్ల నేరాలకు దూరంగా ఉండవచ్చన్నారు. విద్యార్థులు తమ హక్కులు తెలుసుకొని బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు. విద్యార్థుల సందేహాలకు న్యాయవాదులు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం న్యాయవాదులు షింటో ఇమ్మానుయల్, సైజు థామస్ కిరణ్, న్యాయవాదులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు జీవనోపాధిని పెంపొందించుకో వచ్చు

**లక్కిరెడ్డిపల్లి డిసెంబర్ 20 ప్రభాతవార్త**




స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు తన జీవనోపాధిని పెంపొందించుకోవచ్చు అని డిఆర్డిఏ పిడి నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో జెండర్ రిసోర్స్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఎంతో మంది అభివృద్ధి చెందారని రాష్ట్ర ప్రభుత్వాలు దీనికి రుణాలు ఇచ్చి తోడ్పడుతున్నారన్నారు. బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి కొత్త రుణాలు పొంది తన జీవనోపాధిని పెంపొందించుకోవచ్చున్నారు. పాడి పరిశ్రమలు కుట్టు మిషన్లు దుకాణాలు ఎన్నో పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని ఎంతో అభివృద్ధి చెందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో జండర్ డిపిఎం ధర్మరాజు ఎంపీడీవో రెడ్డయ్య సిడిపిఓ ఏపిఎం నిరంజన్ సీసీలు సమైక్య లీడర్లు జెండర్ కమిటీ మెంబర్లు ఈవోపీలు పాల్గొన్నారు.

## యువతను చెడు వ్యసనాల నుంచి కాపాడుకుందాం

బద్వేలు అర్బన్ ,డిసెంబర్ 20, ప్రభాతవార్త



బద్వేలు పట్టణంలో ఏఐ వైఎఫ్ ఆధ్వర్యంలో హలో యువత మేలుకో – చెడు వ్యసనాల నుంచి నిన్ను నువ్వు కాపాడుకో" అనే అవగాహన వాల్‌పోస్టర్లను శనివారం అర్బన్ సీఐ లింగప్ప ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్రగ్స్, గుట్కా, గంజాయి, మద్యం వంటి వ్యసనాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యసనాల నియంత్రణకు కుటుంబం, పాఠశాల, పోలీసులు, సమాజం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏఐవైఎఫ్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కళాశాలలు, గ్రామాలు, పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. వ్యసనం వ్యక్తిగత సమస్య కాదని, సమాజాన్నే ప్రభావితం చేసే ప్రమాదమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన పుష్యమాసం

గోపవరం. డిసెంబర్. 20. ప్రభాతవార్త.



మండలం వల్లేరవారిపల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు పుష్య మాసం ప్రారంభంతో వైభవంగా అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవారు ప్రత్యేక పుష్పం, నెమలి ఇక్కల అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు, భక్తులు మాట్లాడుతూ స్వామి అమ్మ వారిని చూస్తూ ఉన్నంత సెపు చూడటానికి చాలా చూడ ముచ్చటగా ఉంటారన్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా 30న స్వామి వారికి తిరు కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తూన్నామన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్రలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి



లక్కిరెడ్డిపల్లి డిసెంబర్ 20 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొని పరిసరాలు పరిశుభ్రం చేసుకోవాలని ఎంపీడీవో రెడ్డయ్య పేర్కొన్నారు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం నుంచి మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా చేసుకోవాలని పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు అంగన్వాడి సెంటర్లో పరిశుభ్రతను పాటించాలన్నారు. ఎక్కడ గాని చెప్తా చదరం కనిపించకుండా అంబాసిడర్లకు అప్పగించాలన్నారు. ఊరు బాగు దేశం బాగుంటుందని ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఉషారాణి అంగన్వాడి సూపర్వైజర్ బి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షఫీనాయక్ హెచ్ఎం రమేష్ సుబ్బారెడ్డి పంచాయతీ సెక్రెటరీ హెల్త్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ప్రదర్శనకు విద్యార్థుల ఎంపిక



తొండూరు డిసెంబర్మ 20 ప్రభాతవార్త :

కమలాపురంలోని పుత్తా డిగ్రీ కాలేజీలో నిర్వహించిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో తొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. రక్త పదార్థాల నిర్వహణ మరియు ప్లాస్టిక్ ప్రత్యామ్నాయం విభాగంలో 9వ తరగతి విద్యార్థిని పి. షర్మిల, 8వ తరగతి విద్యార్థి హర్షవర్ధన్ రూపొందించిన ప్రాజెక్టు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికయ్యారు. అదేవిధంగా, వ్యక్తిగత విభాగంలో తొండూరు ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని జయలక్ష్మి తృతీయ స్థానం సాధించడం విశేషం. జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో కమలాపురం శాసనసభ్యుడు పుత్తా చైతన్య రెడ్డి, కడప ఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులు ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందుకున్నారు. రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైన సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కె.వి. సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏఐపై వర్క్‌షాపు



వర్క్‌షాపులో పాల్గొన్న దృశ్యం

మదనపల్లె, డిసెంబర్ 20 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జనరేటివ్ ఏఐపై విద్యార్థి నైపుణ్యాభివృద్ధి వర్క్‌షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ మురళీధర్ కుర్ని, అసోసియేట్ ప్రొఫెసర్ కంప్యూటర్ సైన్స్ అండ్ విభాగం అనంతలక్ష్మి అనంతపురంలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనరేటివ్ ఏఐ టూల్స్ ఉపయోగించి వినూత్న ప్రాజెక్టు, ఐడియాల రూపకల్పన వాటి అమలు విధానాలు, ప్రాజెక్టుల పరిశోధనా పత్రాలు, పేటెంట్లుగా మార్చుచేసే విధానాలపై అవగాహన కల్పించారు. 250 బిటెక్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాంటెండ్ ఆర్.రామ్మోహన్‌రెడ్డి, ప్రెసిడెంట్ నాగమల్లారెడ్డి, డైరెక్టర్, ఎస్.రామలింగారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ ప్రేమ వృద్ధాశ్రమంలో అన్నదానం



ప్రొద్దుటూరు డిసెంబర్ 20 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ, సుందరయ్య కాలనీకి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు నల్లదేసి జంగమయ్య యాదవ్ ఎస్టీ సెల్ జిల్లా కార్యవర్గ సభ్యులు వనం చిన్న గంగాధర్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక ఆర్టిపిపి రోడ్డులో విశ్వ ప్రేమ వృద్ధాశ్రమంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి చేతుల మీదుగా అన్నదానం గావించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు నల్లదేసి జంగమయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రజా సేవకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు అన్నదానం చేయడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రాచమల్లుకు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో జీవనం కొనసాగిస్తూ భవిష్యత్తు లో మరిన్ని అత్యున్నత పదవులను అలంకరించి ప్రజలకు సేవ చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి బీసీ సంఘం నాయకులు కంభం వెంకటేశ్వర్లు గోటూరు వెంకటేష్ రజక సంఘం రాష్ట్ర నాయకులు కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏడో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు



రైల్వే కోడూర్ డిసెంబర్ 20 ( ప్రభాతవార్త ).

పట్టణంలో రాజంపేట సాధన కోసం పట్టణంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు ఏడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పాల్గొన్న ఈ జేఏసీ చైర్మన్ ముత్యాల పెంచలయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయచోటి అన్ని విషయాలలో కంఫర్టబుల్గా ఉండదని రాజంపేట అన్ని రంగాలలో అందుబాటులో ఉంటుందని అన్నారు. ముఖ్యంగా రాజంపేటను జిల్లా కేంద్రం చేసి రైల్వే కోడూరు ప్రజల మనోభావాలను కాపాడాలన ఈ కార్యక్రమంలో సిల్వర్ బెల్స్ అధినేత ఎంవి కుమార్, విక్టరీ స్కూల్ అధినేత నర్సింహారెడ్డి, శ్రీ సాయి బాలాజీ పాఠశాల అధినేతలు శ్రీనివాసరాజు, బాబు శ్రీ షిరిడి సాయి కళాశాల అధినేత చంగల్ రాజు, ఎస్వీ జూనియర్ కళాశాల అధినేత ఎస్ ఎన్ శ్రీనివాసులు తో పాటు రైల్వే కోడూరు పట్టణానికి చెందిన పలు విద్యాసంస్థల అధినేతలు పాల్గొన్నారు.

## విజయేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదానం



ప్రొద్దుటూరు డిసెంబర్ 20 ప్రభాతవార్త

పొద్దుటూరు పట్టణానికి చెందిన బొందల కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కుమారుడు వైసిపి యువ నాయకులు సాయి లోకేష్ ఆధ్వర్యంలో స్థానిక విజయేశ్వరి వృద్ధాశ్రమంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థాయి లోకేష్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి జన్మదినాన్ని వృద్ధుల మధ్య నిర్వహించాలని తలంపుతో ఈ కార్యక్రమం వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించామని వివరించారు. అదే విధంగా రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తల్లి రాచమల్లు మునిరత్నమ్మ జ్ఞాపకార్థం చీరలు పంపిణీ చేశామని తెలిపారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర మనందరి బాధ్యత



బ్రహ్మంగారిమఠం డిసెంబర్ 20 ప్రభాతవార్త

స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర మనందరి బాధ్యత అని శనివారం బ్రహ్మంగారి మఠంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం ఎంపీడీవో రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యకర జీవన విధానం పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ విధానాన్ని తగ్గించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర ,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని కావున ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. భావితరాల ఆరోగ్యకరమైన వాతావరణమే లక్ష్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఉద్యోగులు మరియు సిబ్బంది విధులు నిర్వహించే ప్రదేశం కూడా ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకుంటే పని ఒత్తిడి తగ్గడమే కాక మరింత ఉత్తేజంగా విధులు నిర్వహించవచ్చని ఎంపీడీవో సూచించారు. అంతకుముందు ర్యాలీ, ప్రతిజ్ఞ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కాగా మండలంలోని అన్ని పంచాయతీల్లో కూడా స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలన అధికారి నరసయ్య, డిప్యూటీ ఎంపిడిఓ వెంకటసుబ్బయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, ఎంఈఓ పుల్లయ్య,ఏపీఎం ఓబులేసు, పంచాయతీ కార్యదర్శులు, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, సచివాలయ, వెలుగు, హౌసింగ్, ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ మరియు
## మండల అధ్యక్షులకు కువైట్‌లో అభినందన సభ



సుండుపల్లె, డిసెంబర్ 20,ప్రభాతవార్త :

రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడిగా సుగవాసి. ప్రసాద్ బాబు, సుండుపల్లె మండల అధ్యక్షుడిగా చప్పిడి.రమేష్ నాయుడు ఎన్నికైన సందర్భంగా కువైట్ లో అభినందన సభను ఏర్పాటు చేయడం జరిగిందని సుగవాసి యువసేన అధ్యక్షుడు ఎన్ఆర్ఐ కంచన. రెడ్డిశేఖర్ తెలియజేసారు. టీడీపీ ఎన్నారై కూటమి నాయకుల కార్యకర్తల సౌజన్యంతో కంచన. రెడ్డిశేఖర్ ఆహ్వానం మేరకు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి నూతనంగా ఎన్నికైన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం వైసీపీ యువ నాయకులు ఖాన్ భాయ్ వారి మిత్ర బృందం దాదాపుగా 20 మంది కార్యకర్తలు వైసీపీ పార్టీని వీడి టీడీపీ కండువాలు వేసి టీడీపీ పార్టీలోకి ఏంఎల్‌ఏ షాజహాన్ బాషా ఆహ్వానించారని,తదనంతర ఆయన మాట్లాడుతూ గల్ఫ్ దేశంలో ఈ స్థాయిలో రాజకీయ సమావేశం నిర్వహించడం విశేషంగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు కార్యకర్తలను ఉద్దేశించి చరవాణిలో మాట్లాడుతూ విదేశాల్లో ఉన్నప్పటికీ తెలుగు దేశం పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న టీడీపీ ఎన్నారై నాయకులు, కార్యకర్తల సేవలు అభినందనీయమన్నారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తూ, గల్ఫ్ దేశాల్లోనూ టీడీపీని బలమైన శక్తిగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. కంచన. రెడ్డి శేఖర్ వంటి నాయకుల కృషితో కువైట్‌లో పార్టీకి మంచి ఆదరణ లభిస్తోందని ప్రశంసించారు.ఈ కార్యక్రమానికి సభకు హాజరైన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు అభినందన సభను విజయవంతం చేశారు. సభకు వచ్చిన అతిథులకు ప్రత్యేకంగా విందు ఏర్పాటు చేశారు.

## లక్ష్మిజనార్ధనస్వామి వారికి ప్రత్యేక పూజలు

రామసముద్రం డిసెంబర్ 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలో కొలువైన ఆ దేవ దేవుడు శ్రీ లక్ష్మి జనార్ధన స్వామి ఆలయంలో శనివారం ధనుర్మాసం సందర్భంగా 5వ రోజు స్వామివారిని ఆలయ అర్చకులు కులశేఖర్ బటర్ వేకువ జామున స్వామివారిని సుప్రభాతం తో మేలుకొలిపి స్వామి వారిని పన్నీరు, తులసి దళంతో అభిషేకాలు నిర్వహించి, పలు రకాల పుష్పాలతో స్వామిని అలంకరణ చేసి సహస్రనామాలు నిర్వహించి విశేషపూజలు చేపట్టారు.గోవింద గోవిందా అంటూ నామములతో మారిమ్రోగిన ఆలయం,అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. అలాగే దిన్ని పల్లె గ్రామ సమీపంలో మోరు కొండలో వెలిసిన గవితిమ్మరాయ స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు కులశేఖర్ బటర్ భక్తులకు దర్శన భాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు



రామసముద్రం డిసెంబర్ 20 ప్రభాతవార్త

ఆదివారం జరగబోయే పల్స్ పోలియో ర్యాలీ అవగాహన కార్యక్రమం పెద్ద కురప్పల్లె గ్రామపంచాయతీలో డాక్టర్ ప్రత్యూష, జాహ్నవి, నాగరాజు ఆధ్వర్యంలో సిహెచ్ఓ ఉమాదేవి అధ్యక్షతన హెచ్ ఎం వెంకటరమణ నాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. వీరు మాట్లాడుతూ ఆదివారం మండలంలో జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో అప్పుడే పుట్టిన బిడ్డల నుండి 5 సంవత్సరంలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయుటకు ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, మొబైల్ బృందాలను ఏర్పాట్లు చేసామన్నారు. పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించాలని పిల్లల తల్లి దండ్రులను కోరారు. ప్రతి ఒక్క అధికారులు, సిబ్బంది పాల్గొని విజవంతం చేయాలని పోలియో రహిత భారతదేశం మన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఉమాదేవి, హెచ్ఎం వెంకటరమణా రెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, బాలాజీ, పిడి పార్థసారథి, వెంకటరమణ, ఏ ఎన్ ఎం గీతారాణి,మహిళా పోలీస్ శారద ఆశావర్కర్స్, గౌతమి, లక్ష్మి దేవి భానుప్రియ విద్యార్థులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో అమలయ్యేలా చూడాలి

పీలేరు డిసెంబర్ 20 ప్రభాతవార్త:



మాట్లాడుతున్న ఎంపీడీవో శివశంకర్

స్వామిత్వ కార్యక్రమం క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలయేలలా చూడాలని ఎంపీడీవో శివశంకర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వామిత్వ కార్యక్రమంపై శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో, మండల పరిధిలోని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, రెవిన్యూ అధికారులు, సర్వేయర్లు, ఇంజనీరింగ్, డిజిటల్ అసిస్టెంట్లకు అవగాహనలో భాగంగా ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీల్లోని నివాస గృహాలు, ఖాళీ స్థలాలను వాటి హక్కుదారుల పేరున ప్రాపర్టీ కార్డులు అనగా ఆస్తి హక్కు పత్రాలు ఎలా మంజూరు చేయాలన్న దానిపై వారికి ఈ శిక్షణలో వివరించినట్లు ఎంపీడీవో చెప్పారు. స్వామిత్వ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఎలా ఆచరణలోకి తీసుకురావాలో కూడా సిబ్బందికి వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శివశంకర్‌తో పాటు డిప్యూటీ ఎంపీడీవో యుగంధర్, మాస్టర్ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బోధనోపకరణాలతో సులభమైన విద్యాబోధన

నందలూరు, డిసెంబరు 20 ప్రభాతవార్త:

బోధనోపకరణాలను సమర్థంగా వినియోగించడం ద్వారా విద్యార్థులకు సులభంగా, ఆసక్తికరంగా విద్యాబోధన చేయవచ్చని రాయచోటి డివిజన్ డిప్యూటీ డీఈవో లంకాయగారి నాగయ్య పేర్కొన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్లస్టర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ అధ్యక్షతన శనివారం సాయంత్రం నిర్వహించిన క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. తరగతుల బోధనలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ వినియోగం విద్యార్థుల అవగాహనను మరింత పెంపొందిస్తుందని తెలిపారు. సమావేశంలో ఉపాధ్యాయినీఉపాధ్యాయులు తాము స్వయంగా తయారుచేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు కృపానందం, లీలా కృష్ణయ్య పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీవారికి విశేష పూజలు

### స్వామివారిని దర్శించుకున్న పలువురు భక్తులు





బద్వేల్ అర్బన్ డిసెంబర్ 20 ప్రభాతవార్త :

బద్వేల్ పట్టణంలోని సిద్ధవటం రోడ్డు లో వెలసిన శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఆలయ పూజారి వీరేశచార్యులు ఆధ్వర్యంలో తెల్లవారుజామునుండే స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక ద్రవ్యాలతో పంచామృత అభిషేకం, సింధూరం అర్చనతో పాటు పలు రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించారు, స్వామివారి అభిషేకంలో నాగేంద్ర నాథ్ రెడ్డి సతీమణి ఉమామహేశ్వరి, శ్రీనివాసులు సతీమణి రాజేశ్వరి, లక్ష్మీనారాయణ రెడ్డి సతీమణి స్వర్ణలత, కొనతాలపల్లి శ్రీనివాసులు సతీమణి వెంకటలక్ష్మి, వెంకట సురేష్ సతీమణి అనూష కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేయడం జరిగింది,కోరిన కోర్కెలు తీర్చే కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి, అభయ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకునేందుకు విశేష సంఖ్యలో పలువురు భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ఖయా కర్పూరం సమర్పించుకొని భక్తులు తమ కోరికలను తీర్చుకున్నారు, స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ నిర్వహకులు వల్లంకొండు వెంకటరమణ మరియు మేనేజర్ మాడపూరు వెంకటరమణతో పాటు పలువురు కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో కుమారి, సురేంద్ర, కుప్పం సుధాకర్, పోలయ్య పలువురు భక్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందూ సమ్మేళనం



పోరుమామిళ్ల రూరల్, డిసెంబర్ 20 ప్రభాతవార్త:

ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా దేశవ్యాప్తంగా హిందూ సమ్మేళనాలు జరుపుతున్నారు. అందులో భాగంగా కవలకుంట్ల ఉప మండలం పరిధిలోని వేంకటేశ్వర స్వామి గుడి యందు శనివారం హిందూ సమ్మేళనం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం జిల్లా సామాజిక సమరసత ప్రముఖు బాలరంగయ్య ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఆర్ఎస్ఎస్ అనంతపురం విభాగ్ ప్రముఖు ఎం బాల రామకృష్ణ మాట్లాడుతూ దేశంలో కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమైపోతుందని విలువలు దిగజారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ విలువలను, మానవతా విలువలను, హిందూ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. వెంకటేశ్వర స్వామి ఆలయ పూజారిని పరాంకుశం భక్తవత్సల, శ్రీ మద్దిమాను గురప్ప స్వామి ఆలయ ప్రధాన పూజారి వేణు స్వామి ఉన్నతమైనటువంటి హిందుత్వ విలువలను, ప్రజలు జీవించ వలసినటువంటి సక్రమమైన విధానాన్ని, సమాజంలో ఆర్ఎస్ఎస్ యొక్క ప్రాధాన్యత, మొదలగు అంశాలను తమ ప్రసంగం ద్వారా ప్రజలకు బోధించారు. ఈ యొక్క కార్యక్రమంలో సుమారు 20 గ్రామాలకు చెందినటువంటి హిందూ సోదరులు సుమారు 600 మంది హాజరయ్యారు.

## సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా మలేరియా అధికారి రామచంద్రారెడ్డి



జ్వరాలపై మహిళను అడిగి తెలుసుకుంటున్న జిల్లా మలేరియా అధికారి

రాజంపేట,డిసెంబర్20 ప్రభాతవార్త

సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రతికూల వాతావరణం దృశ్యా వ్యాపిస్తున్న సీజనల్ వ్యాధులను కట్టడి చేసేందుకు ముందుస్తు నివారణ చర్యలను చేపట్టాలని జిల్లా మలేరియా అధికారి రామచంద్రారెడ్డి ఆదేశించారు. శనివారం కూచివారిపల్లి సచివాలయం పరిధి లోని అగ్రహారం గ్రామంలో జిల్లా ఉప వైద్యాధికారిడాక్టర్ శేఖర్, అకేపాడు డాక్టర్ అశ్వని చంద్రలతో కలిసి ఆధ్వర్యంలో జిల్లా మలేరియా అధికారి రామచంద్రారెడ్డి రిమ్స్ వైద్యుల వెంకటేష్, డాక్టర్ సునీల్ దుత్త, డాక్టర్ నవాజ్ షరీఫ్, డాక్టర్ హర్షిత పర్యటించారు. డెంగు, చికన్ గున్య, మలేరియా, బోధకాలు, మెదడు వాపు జ్వరం, స్క్రబ్ టైఫస్ టైఫాయిడ్, అతిసారా వ్యాధులు గురించి ప్రజలను అడిగి తెలుసుకొని, కొన్ని ఇండ్లను పరిశీలించారు. జ్వరాల లక్షణాలపై ప్రజలు అడిగి తెలుసుకున్నారు. జ్వరం వచ్చిన వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్ కు వెళ్లాలని సూచించారు, అలాగే అనుమానితులను నుండి హాస్పిటల్ సిబ్బంది ద్వారా షాంపుల్ ను సేకరించి పరీక్ష నిమిత్తం రిమ్స్ కు పంపించారు. వారానికి ఒక సారి ఇంటిలో నిలువ ఉన్న నీటిని సుబ్రము చేసుకోవాలని, ఇంటి చుట్టు పరిసరాలు సుబ్రము గా ఉంచుకోవాలని జిల్లా మలేరియా అధికారి ప్రజలకు సూసించారు, ఫ్రైడే డ్రైడే కార్యక్రమం ప్రతి శుక్రవారం ఏ. యన్ మ్స్ ప్రతి ఇంటికిలో నిర్వహించి, సీజనల్ వ్యాధులు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్, యస్. యస్. దాస్.. ఆరోగ్య విస్తరణ అధికారి శంకర్ రాజు, ఖాదర్ వల్లి, సూపర్వైజర్లు ,ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## పర్యావరణ రంగంలో అవకాశాలు

పులివెందుల డిసెంబర్ 20 ప్రభాతవార్త :

పర్యావరణ రంగంలో స్వయం ఉపాధి మరియు వ్యవస్థాపక అవకాశాలు ఉన్నాయి అని జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి డాక్టర్ జయమ్మ అన్నారు. పులివెందులలోనీ ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ రంగంలో " స్వయం ఉపాధి మరియు వ్యవస్థాపక అవకాశాలు" అనే అంశం మీద విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం కళాశాల జాతీయ సేవా పథకము కార్యక్రమ అధికారి డాక్టర్ జయమ్మ మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కళాశాల తరపున నిర్వహిస్తున్నామని తెలిపి, వ్యర్థాల నిర్వహణ, సేంద్రీయ వ్యవసాయం మరియు ఉత్పత్తులు, నీటి సంరక్షణ మరియు నిర్వహణ, పునరుత్పాదక ఇంధనం వంటి స్వయం ఉపాధి మరియు వ్యవస్థాపక అవకాశాలపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి డాక్టర్ జయమ్మ, అధ్యాపకుడు డాక్టర్ సాయి శ్రీనివాస్, కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.



# క్రీస్తు సందేశం.. లోకానికి మార్గదర్శకం.

కడప, డిసెంబర్ 20, ప్రభాతవార్త :



లోక రక్షణ కోసమే ఇలలో జన్మించిన క్రీస్తు సందేశాలు సర్వ మానవాళికి మార్గదర్శకం అని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బి. పద్మజ కొనియాడారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో డీపిఆర్వో బి.పద్మజ అధ్యక్షతన "ముందస్తు క్రిస్మస్ వేడుక" ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోకరక్షణ కోసం జన్మించిన యేసుక్రీస్తు లోకాన్ని సన్మార్గంలో నడిపించేందుకు శాంతి సందేశం ఇచ్చారు. శాంతి, ప్రేమ అనేవి మనిషిని మనిషిగా మారుస్తాయని తెలిపిన ఆయన లోకానికి ఆదర్శం అని గుర్తు చేశారు. ఆ కారుణమయుడి ఆశీర్వాదాలు మనపై ఎల్లప్పుడూ మెండుగా వుంటాయనే విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ క్రమశిక్షణ, మంచి గుణగణాలు, సమయ పాలన మనిషి వ్యక్తిత్వాన్ని మరింత ఉన్నతంగా తీర్చి దిద్దుతాయన్నారు. కుల మతాలకు అతీతంగా, ప్రతి ఉద్యోగి తాము పనిచేసే కార్యాలయాన్ని సొంత ఇంటిలా, సహోద్యోగులను కుటుంబ సభ్యులుగా భావించినపుడే కార్యాలయాలు కలతలు లేని నిలయాలుగా మారుతాయన్నారు. ఉద్యోగుల మధ్య స్నేహ భావం, సహకారాల ధోరణి పెరిగినపుడే.. ఆయా శాఖలతో పాటు జిల్లా కూడా అభివృద్ధి పథంలో నడుస్తుం దని హితవు పలికా రు. ఈ క్రిస్మస్ పం దుగ అందరి జీవితా ల్లో సంతోషాలను నింపాలని ఆకాంక్షిస్తూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డీఐపీఆర్వో పద్మజ.. కొవ్వొత్తుల వెలుగులో క్రిస్మస్ కేకును కత్తిరించి కార్యాలయంలో అధికారులు, సిబ్బందికి పంచి పెట్టారు. ప్రతి ఒక్కరికీ పేరు పేరునా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి.. క్రైస్తవ సిబ్బందికి కానుకలను అందించారు. ఈ కార్యక్రమంలో డీఇఇ శ్రీనివాసరావు, డిఎల్ పిఆర్వో సునీల్ సాగర్, పిఆర్వో రవికుమార్, ఏవీఎస్ నాగయ్య, సీనియర్ అసిస్టెంట్ మహబూబ్ బాషా, టైపిస్టులు శ్రీవాణి, కేశవర్ధిని, ఆర్.ఏ. ఈశ్వరయ్య, సోహైల్ ఖాన్, టీపీ కృష్ణ హరి, అజ్మతుల్లా, లక్ష్మీపతి, విజయ కుమారి, షాహీనా బేగం, ముంతాజ్ బేగం, సునీత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.